RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 180 పేజీలు - 08 బుధవారం 27 మే 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## శివరాజ్ సింగ్ అప్నాపన్ పుస్తకావిష్కరణ

**ఆవిష్కరించిన మాజీ ప్రధాని దేవేగౌడ**


**వెంకయ్య తదితర ప్రముఖుల హాజరు**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 26:** కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రచించిన 'అప్నా పన్: మై ఎక్స్‌పీరియన్స్ విత్ నరేంద్ర మోదీ' పుస్తకా విష్కరణ కార్యక్రమం దేశ రాజధాని మిగతా2లో...

## దేశంలో అసహజ జనాభా మార్పు

**- ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు: హోంమంత్రి అమిత్ షా వెల్లడి**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 26:** అక్రమ వలసలు, ఇతర కారణాలతో దేశంలో చోటుచేసుకుంటున్న 'అసహజ జనాభా మార్పు'పై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్టు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ 2025 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేసిన ప్రకటనకు అనుగుణంగా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ఈ కమిటీకి రిటైర్డ్ జడ్జి ప్రకాష్ ప్రభాకర్ నావోలేకర్ అధ్యక్షత వహిస్తారని, మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి సభ్యులుగా మిగతా2లో...



## ప్రొఫెసర్ నాగేశ్వర్ అంటే నాకిష్టం.. అరెస్ట్ చేయొద్దని చెప్పాను..!

**తొలి అక్షరం/అమరావతి,మే26 :** ఆంధ్రప్రదేశ్ పోలీసులు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్‌ను అరెస్టు చేస్తారనే వదంతులకు చెక్ పడింది. నాగేశ్వర్‌ను అరెస్ట్ చేయొద్దని తానే స్వయంగా పోలీసులకు చెప్పానని ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఈ విషయంపై మరోసారి స్పందిస్తూ .. 'ఇవాళ కూడా అరెస్ట్ చేసేందుకు పోలీసులు వెళ్తున్నారని తెలిసింది. నాగేశ్వర్‌ను అరెస్ట్ చేయడం వంటివి వద్దని వారికి చెప్పాను. పాపం ఆయనంటే నాకిష్టం. పొరపాటున అలా అన్నారేమో వదిలేయమని చెప్పా' అని రాజమండ్రి పార్టీ సమావేశంలో పవన్ కల్యాణ్ అన్నారు. మిగతా2లో...

## ఇంటింటి సర్వేతో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా'

**● సర్వే పూర్తయిన ఇళ్లకు ప్రత్యేక లోగో స్టిక్కర్లు ● భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం**



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 26:** రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడంతో, దాని ముగింపు వేడుకలను పురస్కరించుకుని జూన్ 2 నుండి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని కెబినెట్ సబ్ కమిటి అధికారులను ఆదేశించింది. మంగళవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటి సమావేశం జరిగింది. ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం లో మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు పాల్గొన్నారు. గ్రామ సభ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో మిగతా2లో...




## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

**- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు**

**తొలి అక్షరం/కరీంనగర్,మే 26:** రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిగా విఫలం అయ్యిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన నిధులు కేంద్ర ప్రభుత్వానివా, రాష్ట్ర ప్రభుత్వానివా అన్న విషయంపై సమాధానం చెప్పాలన్నారు. ధాన్యం రవాణా ఖర్చులను కూడా పూర్తిగా మిగతా2లో...

## వాహనదారులపై మళ్లీ పిడుగు

**● సిఎన్‌జి ధరలు పెంచిన కేంద్రం ● వరుసగా నాలుగోసారి పెరిగిన ధరలు**




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 26:** కేంద్రం మళ్లీ షాకిచ్చింది. సీఎన్‌జీ ధరలను మరోసారి పెంచింది. కిలో సీఎన్‌జీపై రూ.2 పెంచింది. పెరిగిన ధరలు మంగళవారం నుంచే అమలులోకి వచ్చాయి. తాజా పెంపుతో ఢిల్లీలో సీఎన్‌జీ ధర రూ.81.09 నుంచి రూ.83.09కి చేరింది. సీఎన్‌జీ ధరలను పెంచడం మే 15వ తేదీ నుంచి ఇది నాలుగోసారి కావడం గమనార్హం. మే 15వ తేదీన మొదట కిలోకు రూ.2 పెంచగా.. అనంతరం మిగతా2లో...




2లో

## తెలంగాణలో అవినీతి రాజ్యం

అడ్డంగా దోచుకుంటున్న కాంగ్రెస్

శంషాబాద్‌లో 180 ఎకరాలు హాంఫట్

సింగరేణిలో కోట్ల రూపాయాల బొగ్గు మాయం

కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు సంచలన ఆరోపణలు

## కర్నాటకంపై కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టి

**● డికెకు పగ్గాలు అప్పగించేందుకు రంగం సిద్ధం**

**● సిద్దరామయ్యను రాజ్యసభకు పంపే యత్నం?**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 26:** కర్ణాటకలో నాయకత్వ పోరుకు తెరపడనున్న ట్టు కాంగ్రెస్ పార్టీ వర్గాల సమాచారం. సిఎం మార్పు లేదని బయటకు చెబుతున్నా, డికె శివకుమార్‌కు పగ్గాలు అందించేందుకు కాంగ్రెస్ రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. సిద్ధరామయ్య ప్రభుత్వం ఇటీవల మూడేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో మిగతా2లో...

## అర్హులంతా ఓటరు జాబితాలో ఉండాల్సిందే

**అనర్హుల పేర్లను మాత్రమే తొలగించాలి**

**సర్ ప్రక్రియపై ఎన్నికల అధికారి ఆదేశాలు**



2లో

## మజ్లిస్ ఒత్తిడితోనే జిహెచ్ఎంసి విభజన

నగరంలో మంచినీటి సమస్యను పట్టించుకోని ప్రభుత్వం

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఆరోపణ



2లో

## మహిళల భద్రత, గౌరవానికి ప్రాధాన్యం

**● సంపద సృష్టించే శక్తిగా మహిళలకు ప్రోత్సాహం ● సఖి నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించిన సీతక్క**



2లో

# ఇంటింటి సర్వేతో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా'

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటివరకు నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాల ప్రగతిని సమీక్షించిన కేబినెట్ సబ్ కమిటి రాబోయే రోజుల్లో ప్రజా భాగస్వామ్యంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది. ఇందులో భాగంగా జూన్ 2 నుండి 12 వరకు నిర్వాహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా 'పర్యావరణ వారోత్సవం', రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం, మహిళా–శిశు రక్షణ, గృహ నిర్మాణం, పర్యాటక ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి, పునర్వినియోగ శక్తి (గ్రీన్ ఎనర్జీ) ప్రాజెక్టుల అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను నిర్వహించాలని నిర్దేశర చేశారు. ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా, అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని మంత్రులు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం అమలుపై కేబినెట్ సబ్ కమిటీ సుదీర్ఘంగా చర్చించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేయాల న్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రులు పునరుద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇల్లు కవర్ అయ్యేలా సమగ్ర గృహ స్థాయి డేటా సేకరణ జరపాలి. ఒకవేళ ఎవరైనా మిగిలిపోతే వారి కోసం ప్రత్యేక శిబిరాలు (స్పెషల్ క్యాంపులు) ఏర్పాటు చేయాలి. పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ బీమా పథకానికి ఒక విశిష్టమైన 'లోగో'ను రూపకల్పన చేయనున్నారు. సర్వే పూర్తయిన ప్రతి ఇంటికి ఈ లోగోతో కూడిన స్టిక్కర్లను అతికించనున్నారు.

మేరకు అన్ని శాఖలు తమ సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ రావు అధికారులను ఆదేశించారు. డిజిపి సి.వి ఆనంద్, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, వికాస్ రాజు, నవీన్ మిత్తల్, వాణి ప్రసాద్, దాన కిషోర్, ప్రిన్సిపల్ సెక్రటరీలు సందీప్ కుమార్ సుల్తానీయా, గౌరవ్ ఉప్పల్, తదితర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తిగా మాత్రమే వ్యవహరిస్తోందన్నారు. అయినప్పటికీ ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ఇకనైనా బేషజాలకు పోకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని కోరారు. అలాగే అన్ని రకాల వడ్లకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడమే లక్ష్యంగా 'రైతు గోస – బీజేపీ భరోసా' పేరుతో యాత్రలు నిర్వహిస్తున్నామని బండి సంజయ్ తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి బీజేపీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

# కర్ణాటకంపై కాంగ్రెస్ అధిష్టానం దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

మరోసారి నాయకత్వ సమస్య తెరపైకి వచ్చింది. పార్టీ అధిష్టానం సిద్ధరామయ్య, డీకేలను న్యూఢిల్లీకి పిలవడంతో ఎట్టకేలకు సమస్య కొలిక్కి వచ్చినట్టు చెబుతున్నారు. ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్న ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు అధిష్టానం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు రాజ్యసభ సీటును ఆఫర్ చేసి కేంద్రంలో కీలక పాత్ర పోషించాల్సిందిగా కోరిందని తెలుస్తోంది. తగిన సమయం తీసుకుని నిర్ణయం చెప్పాల్సిందిగా ఆయనకు సూచించినట్టు చెబుతున్నారు.

దీంతో సిద్ధరామయ్య రెండు, మూడు రోజుల్లో రాజీనామా చేసే అవకాశాలున్నాయని అంటున్నారు. కర్ణాటక నుంచి రాజ్యసభ, ఎమ్మెల్సీ ఎన్నికలపైనే ఢిల్లీ సమావేశంలో చర్చించినట్టు కాంగ్రెస్ అధిష్టానం చెబుతున్నప్పటికీ ఈ సమావేశంలో రాష్ట్రంలో నాయకత్వ మార్పిడిపై ప్రధానంగా చర్చ జరిగినట్టు చెబుతున్నారు. డీకే శివకుమార్‌కు అధికారాన్ని (సీఎం) బదిలీ చేసేందుకు అధిష్టానం ఏకగ్రీవంగా మద్దతు పలికిందని పార్టీ వర్గాలు తెలిపాయి. సుమారు 6 గంటల సేపు జరిగిన ఈ సమావేశంలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌తో పాటు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, రణ్‌దీప్ సూర్జేవాలా పాల్గొన్నారు. కర్ణాటకలో జరిగిన 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించింది. సీఎం పదవిని సిద్ధరామయ్య చేపట్టారు.

అయితే డీకే శివకుమార్‌తో రెండున్నరేళ్లు చొప్పున పదవీకాలం పంచుకునేందుకు అప్పట్లో నిర్ణయం జరిగిందని ఆయన వర్గం చెబుతోంది. ఈ వాదనను సిద్ధరామయ్య తోసిపుచ్చారు. ఐదేళ్లు తానే సీఎంగా ఉంటానని, అయితే అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమని తరచు చెబుతున్నారు.

# అర్హులంతా ఓటరు జాబితాలో ఉండాల్సిందే

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 26:** భారత ఎన్నికల సంఘం రాష్ట్రంలో త్వరలో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అలాగే అనర్హులైన ఓటర్ల పేర్లను తొలగించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఐఎఎస్ ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని బిఆర్‌కెఆర్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్, అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఐఏఎస్, ఉప ప్రధాన ఎన్నికల అధికారి (ఎఫ్‌ఏసీ) జి.ఎస్. చారిలతో కలిసి ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి జిహెచ్‌ఎంసి కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్, ఐఏఎస్, మేడ్చల్?మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం. మను చౌదరి, ఐఏఎస్, సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు హాజరయ్యారు. మ్యాపింగ్ ప్రక్రియ లో బూత్ స్థాయి అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నందున వారికి తగిన శిక్షణ ఇవ్వాలని సూచించారు. అలాగే పనివిధానంపై

నిరంతరం సమీక్షిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే అపార్టుమెంట్స్ సముదాయాలు, గేటెడ్ కమ్యూనిటీలపై ప్రత్యేక దృష్టి సారించి సర్ ప్రక్రియ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో, ముఖ్యంగా మురికివాడలలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియను మరింత సరళీతరం చేయడానికి ఎన్యూమరేషన్ ఫారాలు ఆంగ్లం, తెలుగు భాషాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ సక్రమంగా జరిగేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రక్రియ నిర్వహణలో పాలుపంచుకుంటున్న క్షేత్రస్థాయి సిబ్బందిని ప్రోత్సహించేందుకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అవార్డు అందజేయనున్నట్లు ప్రధాన ఎన్నికల అధికారి ప్రకటించారు.

# మజ్లిస్ ఒత్తిడితోనే జిహెచ్ఎంసి విభజన

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 26:** కేసీఆర్ హయాంలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేశారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కూడా హైదరాబాద్‌లోని పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. మజ్లిస్ ఒత్తిడితో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేశారని రామచందర్‌రావు దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో డివిజన్ల ఏర్పాటుపై ఇప్పటికీ అధికారులకు ఒక క్లారిటీ లేదని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లపేరుతో ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని మతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తోందని ధ్వజమెత్తారు. మంగళవారం కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడారు. హైదరాబాద్ నగరంలో ప్రజలు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు.

ప్రజలకు నీటి సరఫరా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని మండిపడ్డారు. ప్రజాసమస్యలను కాంగ్రెస్ నేతలు పక్కదారి పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్‌కు మజ్లిస్ ముఖ్యం కానీ, హైదరాబాద్ ప్రజలు ముఖ్యం కాదని చెప్పుకొచ్చారు. భాగ్యనగరంలో కాలుష్య నియంత్రణలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో రియల్ ఎస్టేట్ పేరుతో జేబులు నింపుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యిందని అన్నారు. భాగ్యనగరంలో చిన్న వాన పడితే.. నగరం మునిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భాగ్యనగరాన్ని విశ్వనగరంగా బీజేపీ మాత్రమే మార్చగలదని వ్యాఖ్యానించారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో మజ్లిస్, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. తెలంగాణలో అవినీతి రహితమైన పరిపాలనను బీజేపీ మాత్రమే అందిస్తుందని రామచందర్‌రావు పేర్కొన్నారు.

# మహిళల భద్రత, గౌరవానికి ప్రాధాన్యం




**తొలి అక్షరం/హైదరాబాద్,మే 26:** మహిళల భద్రత, వారి గౌరవానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క చెప్పారు. మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణ పరిమితి పెంచుతున్నట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళలను సంపద సృష్టించే శక్తిగా తీర్చిదిద్దుతున్నామని వ్యాఖ్యానించారు. మహిళల ఆదాయం పెరిగితే కుటుంబం బలపడుతుందని పేర్కొన్నారు. మంగళవారం బంజారాహిల్స్‌లో సఖి నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. జూన్ 5వ తేదీన మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ బస్సులు అందజేస్తారని తెలిపారు. మహిళా సంఘాల సోలార్ ప్లాంట్లను బుధవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మధిరలో ప్రారంభిస్తారని పేర్కొన్నారు. వర్కింగ్ ఉమెన్స్ భద్రత తమ ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. గ్రామీణ మహిళలకు హైదరాబాద్‌లో సురక్షిత వసతి కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. సఖి నివాస్‌లో 150 మంది మహిళలకు వసతి సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. చిన్నపిల్లలతో వచ్చే తల్లులకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి మహిళల పురోగతితోనే ముడిపడి ఉందని నమ్మిన ప్రభుత్వం తమదని స్పష్టం చేశారు. మహిళలు కేవలం చిన్న చిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఇందుకోసం మండలాల్లో రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూములను కేటాయించడానికి సిద్ధంగా ఉందన్నారు. కార్పొరేట్ మార్కెట్ రంగంలోకి మహిళలను తీసుకెళ్లేందుకు 'మహిళా శక్తి సూపర్ బాజార్ల'ను ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు.

# శివరాజ్ సింగ్ అప్నాపన్ పుస్తకావిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీలో ఘనంగా జరిగింది. అప్నాపన్ పుస్తకాన్ని మాజీ ప్రధాని హెచ్.డి.దేవెగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశానికి అప్నాపన్ పుస్తకాన్ని శివరాజ్ సింగ్ అంకితం చేశారు. దేశాభివృద్ధికి నరేంద్ర మోదీ చేస్తున్న కృషి, ఆయనతో తన అనుభవాలను ఈ పుస్తకంలో కేంద్ర మంత్రి పొందుపరిచారు. పుస్తకావిష్కరణ అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ.. 'రైతు కుటుంబం నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ వచ్చారు. 17 ఏళ్ల పాటు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. దేశంలో ప్రముఖ ముఖ్యమంత్రిగా శివరాజ్ సింగ్ పేరు తెచ్చుకున్నారు. ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం. రాష్ట్రాలు తమ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలి. ప్రజలకు విద్య, ఆరోగ్యం అందించాలి. మోదీ అంటే 'మేకింగ్ ఆఫ్ ఇండియా డెవలప్‌మెంట్' అని పేర్కొన్నారు. ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు టీడీపీ ఎంపీలు, ఎన్డీఏ నేతలు హాజరయ్యారు.

# దేశంలో అసహజ జనాభా మార్పు

(మొదటి పేజీ తరువాయి)

ఉంటారని అమిత్‌షా తెలిపారు. కమిటీ మెంబర్‌గా హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఉంటారని చెప్పారు. దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న జనాభా మార్పులపై కమిటీ సమగ్ర మూల్యాంకనం చేసి పరిష్కారం సూచిస్తుందని అమిత్‌షా తెలిపారు. జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమత్వం, జాతీయ భద్రత, సామాజిక సమతుల్యత, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు పెను సవాలుగా మారిందన్నారు. మత, సామాజిక వర్గాల స్థాయిలో జనాభా మార్పుల సరళిని కమిటీ విశ్లేషిస్తుందని చెప్పారు.

# ప్రొఫెసర్ నాగేశ్వర్ అంటే నాకిష్టం.. అరెస్ట్ చేయొద్దని చెప్పాను..!

(మొదటి పేజీ తరువాయి)

సామాజిక విశ్లేషకుడు, మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కె.నాగేశ్వర్‌కు ఊరట లభించింది. జనసేన అధ్యక్షుడు, ఏపీ ఉపముఖ్యమంత్రి, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, నాదేండ్ల మనోహర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఆయనను అరెస్ట్ చేస్తారనే వార్తలన్నీ అవాస్తమేనని తేలింది. నాగేశ్వర్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడాన్ని స్వాగతించిన పవన్ కల్యాణ్ అరెస్ట్ వద్దని పోలీసులకు చెప్పారు.

# వాహనదారులపై మళ్లీ పిడుగు

(మొదటి పేజీ తరువాయి)

రెండుసార్లు ఒక్క రూపాయి చొప్పున కేంద్రం పెంచింది. తాజాగా మరో రూ.2 పెరగడంతో నాలుగోసారి సీఎన్‌జీ ధరలు పెరిగినట్లయ్యింది. గత 11 రోజుల్లో మొత్తం రూ.7 వరకు ధరలు పెరగడంతో వాహనదారులు, ఆటో, క్యాబ్, ట్రాన్స్‌పోర్ట్ రంగాలపై అదనపు భారం పడనుంది. ఎన్నికల ముందు ఇంధన ధరలు పెంచబోమని పదేపదే ప్రకటించిన కేంద్రం.. ఎన్నికలు ముగిశాక వరుసగా ధరలు పెంచుకుంటూ పోతున్నది. తాజాగా మరోసారి ఇంధన ధరలను పెంచింది. సోమవారం నాడు పెట్రోల్‌పై లీటర్‌కు రూ. 2.61, డీజిల్‌పై లీటర్‌కు రూ. 2.71 చొప్పున ధరలు పెరిగాయి. తాజా పెంపుతో మే 15 నుంచి లీటర్‌కు మొత్తం పెంపు రూ.7.5కు చేరింది. గడచిన 11 రోజుల్లో ఇంధన ధరలు పెరుగడం ఇది నాలుగోసారి. ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 99.51 నుంచి రూ. 102.12 చేరుకోగా లీటర్ డీజిల్ ధర రూ. 92.49 నుంచి రూ. 95.20కి పెరిగింది.

# నేడు ఢిల్లీకి తమిళనాడు సిఎం విజయ్

● ప్రధాని మోడీతో భేటీకి అవకాశం



**తొలి అక్షరం/చెన్నై,మే 26:** తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ బుధవారం ఢిల్లీ పర్యటన చేయనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ప్రధాని నరేంద్ర మోడీని కలిసే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించారు. బుధవారం ఉదయం సీనియర్ అధికారులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో సహా విజయ్ ఢిల్లీకి చేరుకోనున్నారు. అలాగే ఈ పర్యటనలో కాంగ్రెస్ సీనియర్ నేత సోనియాగాంధీ, రాహుల్ గాంధీని ఆయన కలవనున్నారు. విజయ్ ముఖ్యమంత్రి అయ్యాక ఇదే తొలి పర్యటన కావడం గమనార్హం.

# తెలంగాణలో అవినీతి రాజ్యం

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 26:** తెలంగాణలో అవినీతి రాజ్యం నడుస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. భూములు ఆక్రమణలు, రెవెన్యూలో వేలకోట్ల స్కామ్‌లు, సింగరేణిలో బొగ్గు ఆక్రమణలు జరుగుతున్నాయని అన్నారు. అడ్డంగా దోచుకుంటున్నారని కాంగ్రెస్‌పై ఆయన విరుచుకు పడ్డారు. శంషాబాద్ సమీపంలోని 180 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఈ స్కాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నిహితుడి పాత్ర ఉందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సిట్, సీఐడీ విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మాట్లాడుతూ.. ప్రైవేట్ వ్యక్తికి సదరు భూమి అప్ప జెప్పి.. తప్పు చేసిన ఎమ్మార్వోను బదిలీతో సరిపెట్టారన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి తహసీల్దారును వెంటనే డిస్మిస్ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ స్కాం వెనుక సీసీఎల్ఏ ఉన్నాడా? కలెక్టర్ ఉన్నాడా? అంటూ హరీష్ రావు సందేహం వ్యక్తం చేశారు. ఈ భూమి ప్రభుత్వానిదని ఆర్డీవో చెబుతున్నారని చెప్పారు. పై అధికారి చెప్పినా వినకుండా.. ఎమ్మార్వో మాత్రం ఇది ప్రైవేట్ భూమి అంటున్నారని హరీష్ రావు వివరించారు. ముఖ్యమంత్రికి సన్నిహితుల నుంచి ఒత్తిడి ఉన్నందునే తహసీల్దారును బదిలీ చేసి కాపాడుతున్నారని ఆరోపించారు. సీఎం సన్నిహితుల ఒత్తిడితోనే.. ఎమ్మార్వోపై చర్యలు తీసుకోకుండా ఏసీబీ అధికారులు వెనక్కి వచ్చారని ఆరోపించారు. సింగరేణిలో రూ.16 వందల కోట్ల విలువైన బొగ్గు మాయమైందని ఆందోళన వ్యక్తం చేశారు. టన్నుల బొగ్గు ఎక్కడో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించాలని డిమాండ్ చేశారు. బొగ్గు ఉందో? లేదో? పరిశీలన కోసం అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ హటావో – సింగరేణి బచావో'.. బొగ్గు గని కార్మికుల నినాదం కావాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలో సింగరేణి స్కాంలకు గనిలా మారిందని అభివర్ణించారు. నైనీ బ్లాక్ బొగ్గు గనుల టెండర్.. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని బయట పెట్టిందన్నారు. త్వరలో సింగరేణిపై కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలు మరిన్ని బయటపెడతానని హరీష్‌రావు స్పష్టం చేశారు. అలాగే రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై వేసిన సస్పెన్షన్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ శాఖలో వేల కోట్ల రూపాయిల అవినీతి జరుగుతోందంటూ హరీష్ రావు తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

# నిరుపేద బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

**● కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మాజీ ఎంపిటిసి జక్కా మహబూబ్ రెడ్డి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే26:** నిరుపేద బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మాజీ ఎంపిటిసి జక్కా మహబూబ్ రెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు వెంకటాపురం గ్రామానికి చెందిన నర్సింగోజు రుక్మిణమ్మ (70),శీలం సోమయ్య (65), దొంతు సత్యం (50) ఇటీవల పలు కారణాల వల్ల మృతి చెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి జక్కా మహబూబ్ రెడ్డి మరియు జక్కా ఇంద్రసేన రెడ్డి లు బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రతి కుటుంబానికి రూ.వేల చొప్పున రూ. 9 వేల నగదు, 25 కేజీల చొప్పున 75కేజీల బియ్యాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు చిత్తలూరి శ్రీనివాస్,వెంకటాపురం గ్రామ సర్పంచ్ ధరావత్ విజయ రవి, ఉప సర్పంచ్ మొగుళ్ళ లింగన్న గౌడ్, సీనియర్ నాయకులు కాందాడి శ్రీనివాస్ రెడ్డి,మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ రావుల వెంకటరెడ్డి, వార్డు సభ్యులు బోలగాని శ్రీనివాస్ గౌడ్, చెక్కిలేల శోభన్, గండి సిద్దయ్య ,బోలగాని రమేష్, మహంకాళి సంపత్ పాలిశెట్టి వాసు, యర్రం రాజు యాదవ్, ధరావత్ వినోద్, టి వెంకన్న ,గుండాల వెంకన్న, వంగ సోమన్న, తునికి వెంకన్న, రాయిపల్లి సదానందం, బోలగాని వెంకన్న, గొట్టిముక్కల దయాకర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు మద్దెల సురేష్, టి రాజు ,సోషల్ మీడియా గ్రామ ఇన్చార్జ్ జెట్టి యాకేందర్, చిత్తలూరి వెంకన్న కోఏటి శోభన్ బాబు, దడిగల మురళి ,ఆకుల పవన్ ,వంగ సిద్దు, బొప్పిడి నందు, తునికి విష్ణు గుండ గాని వినయ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాటేడు గ్రామంలో అగ్నిప్రమాదం.. రైతుకు భారీ నష్టం

**బాధిత రైతును పరామర్శించిన తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే26:** తొర్రూరు మండలం మాటేడు గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో మామిడి తోట దగ్ధమై రైతుకు భారీ నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి మంగళవారం బాధిత రైతును పరామర్శించారు. ఈ సందర్భంగా రైతుతో మాట్లాడి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని తొర్రూర్ ఎమ్మార్వో జి శ్రీనివాస్ హార్టికల్చర్ అధికారులు పరిశీలించి నష్టం వివరాలను నమోదు చేశారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయంపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. బాధిత రైతుకు తగిన న్యాయం జరిగేలా చూడాలని మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి అధికారులను కోరారు. వ్యవసాయ అవశేషాలను కాల్చకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని నాయకులు సూచించారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత రైతుకు తగిన పరిహారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి, చర్లపాలెం గ్రామ సర్పంచ్ ధర్మారపు మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని రైతుకు సంఘీభావం తెలిపారు.

# సమయ్యకు అంతర్జాతీయ హరిత మిత్ర అవార్డు ప్రధానం

**- వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య**








**తొలి అక్షరం/నెక్కొండ మే 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన నల్లగొండ సమ్మయ్యకు 2026 సంవత్సరంకు గాను లూసియానా యూనివర్సిటీ (అమెరికా) హరితమిత్ర ఇంటర్నేషనల్ అవార్డు ప్రకటించింది. సమ్మయ్య కొంతకాలంగా మొక్కలను నాటుతూ చెట్లను పెంచుతూ వన ప్రేమికుడిగా ఉండి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేసినందుకు ఈ అవార్డును అందించనున్నట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. సమ్మయ్యకు ఈ అవార్డును ఈనెల 17వ,తేదీన దేశ రాజధాని ఢిల్లీలో యూనివర్సిటీ అధికారుల చేతుల మీదుగా ఇవ్వనున్నారు. ఈ అవార్డు తనకు రావడానికి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్ కు సమ్మయ్య కృతజ్ఞతలు తెలిపారు. పూణే యూనివర్సిటీ అధికారుల చేతుల మీదుగా హరిత మిత్ర అంతర్జాతీయ అవార్డును అందించారు.అదేవిధంగా నెక్కొండ మండల తహసిల్దార్ రాజకుమార్, నెక్కొండ ఎస్సై మహేందర్, ఏఎస్ఐ రవి శాలువా తో సత్కరించి అభినందించారు.

# అడ్డగోలు పార్కింగ్‌పై 'ట్రాఫిక్' ఉక్కుపాదం

**- ఒక్కరోజే 6,336 కేసులు..రూ.11.04 లక్షల జరిమానా విధింపు**

**- రహదారులపై వాహనాలు నిలిపితే కఠిన చర్యలు: సీపీ సుమతి హెచ్చరిక**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే26:** నగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.కమిషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ జోన్-1, జోన్-2 (మల్కాజ్‌గిరి) పరిధిలో మంగళవారం అడ్డగోలు పార్కింగ్ (ఇర్రెగ్యులర్/రాంగ్ పార్కింగ్) పై ట్రాఫిక్ సిబ్బంది విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి,ఐపీఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ డీసీపీ పర్యవేక్షణలో ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది ఈ ప్రత్యేక నిఘాలో చురుగ్గా పాల్గొన్నారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే అంతే:**

నిబంధనలకు విరుద్ధంగా నో-పార్కింగ్ జోన్లు, ప్రధాన రహదారులు, జంక్షన్లలో వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న వారిపై పోలీసులు

Malkajgiri Commissionerate
Special Drive Cases on Irregular / Wrong Parkings
Upto 2100 hrs, Dt: 26.05.2026

| S.No | Police station | Contact | | Non- Contact | | Total | |
|---|---|---|---|---|---|---|---|
| | | Cases | Amount | Cases | Amount | Cases | Amount |
| 1 | Malkajgiri Tr PS | 368 | 38000 | 272 | 27200 | 640 | 65200 |
| 2 | Gopalpuram Tr PS | 330 | 36100 | 360 | 55800 | 690 | 91900 |
| 3 | Jawaharnagar Tr PS | 76 | 23900 | 267 | 26700 | 343 | 50600 |
| 4 | Trimulgherry Tr PS | 443 | 109500 | 216 | 82400 | 659 | 191900 |
| 5 | Alwal Tr PS | 358 | 48900 | 270 | 34300 | 628 | 83200 |
| 6 | Begumpet Tr PS | 470 | 65500 | 291 | 29100 | 761 | 94600 |
| Zone- I | | 2045 | 321900 | 1676 | 255500 | 3721 | 577400 |
| 1 | LB Nagar Tr PS | 256 | 57400 | 601 | 95000 | 857 | 152400 |
| 2 | Vanasthalipuram Tr PS | 245 | 32800 | 293 | 73500 | 538 | 106300 |
| 3 | Uppal Tr PS | 411 | 94800 | 276 | 87200 | 687 | 182000 |
| 4 | Kushaiguda Tr PS | 188 | 32800 | 94 | 19800 | 282 | 52600 |
| 5 | Ghatkesar Tr PS | 117 | 20000 | 134 | 13500 | 251 | 33500 |
| Zone- II | | 1217 | 237800 | 1398 | 289000 | 2615 | 526800 |
| Total | | 3262 | 559700 | 3074 | 544500 | 6336 | 1104200 |

Section:
Wrong or Unauthorized Parkings /Obstruction of carriageway : S 190(2), 122/177 MV Act.

చట్టపరమైన చర్యలు తీసుకున్నారు.ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా 6,336 కేసులు నమోదైనాయి.

**విధించిన మొత్తం జరిమానా: రూ.11,04,200**

**అంబులెన్స్‌లకూ తప్పని ఇబ్బందులు:**

రహదారులపై, ఫుట్‌పాత్‌లపై అడ్డదిడ్డంగా వాహనాలు పార్క్ చేయడం వల్ల సాధారణ ప్రయాణికులతో పాటు అత్యవసర సేవలందించే అంబులెన్స్‌లు, ఫైర్ ఇంజన్లు కూడా ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నాయని పోలీసులు ఆందోళన వ్యక్తం చేశారు.ఇది తీవ్ర ట్రాఫిక్ జామ్‌లకు, ప్రమాదాలకు దారితీస్తోందని పేర్కొన్నారు.




**క్రమశిక్షణ తప్పితే క్రేన్ ఎక్కుడే:**

రహదారుల పక్కన, జంక్షన్లు, బస్టాపులు, వాణిజ్య సముదాయాల వద్ద నిబంధనలు మీరి పార్క్ చేసిన వాహనాలను ట్రాఫిక్ సిబ్బంది క్రేన్ల సహాయంతో తొలగించి భారీగా జరిమానాలు విధించారు. వాహనదారులు తమ వాహనాలను కేటాయించిన నిర్ణీత పార్కింగ్ స్థలాల్లో మాత్రమే నిలపాలని, పాదచారులకు, ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించవద్దని డీసీపీ (ట్రాఫిక్) సూచించారు. రహదారులపై క్రమశిక్షణను కాపాడేందుకు, సురక్షిత ప్రయాణాన్ని నిర్ధారించేందుకు ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూములు ఇచ్చాం.. మాకు ఉపాధి కావాలి...

**పర్యావరణానికి ముప్పు కలిగించే "ఎకో టౌన్" మాకొద్దు**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ కలిసిన ఎమ్మెల్యే**

**తమ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయకూడదంటూ ఎమ్మెల్యే భేటి**





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 26:** ఇండస్ట్రియల్ పార్కు కోసమని పేదలు భూములు ఇచ్చారు.. ఇక్కడ ఉపాధి దొరుకుతుందని భావించారు.. తీరా పర్యావరణంతో పాటు ప్రజల జీవితాలను నాశనం చేసే ఏకో టౌన్ మాకొద్దని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" జిహెచ్ఎంసి కమిషనర్ తో అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం సిద్దాపూర్ గ్రామంలో ఎకో టౌన్ ను ఏర్పాటు చేయవద్దని స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ను కలిశారు. స్థానిక నాయకుడు తాండ్ర కాశీనాథ్ రెడ్డితో కలిసి కమిషనర్ ను ప్రత్యేకంగా కలుసుకున్నారు. మేము ఎకో టౌన్ ప్రతిపాదనకు పూర్తిగా వ్యతిరేకం, మా ప్రజలు ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పడితే ఇక్కడి ప్రజలకు ఉపాధి దొరుకుతుందని భూములు ఇచ్చారు కానీ ఎకో టౌన్ లాంటి ప్రతిపాదన తెచ్చి మా ప్రాంతాలలో పర్యావరణ సమస్యలను కొని తెచ్చుకోవడానికి సిద్ధంగా లేమని ఎమ్మెల్యే కమిషనర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ.. ఎకో టోన్ ఏర్పాటు కోసం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 4 చోట్ల ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. ఏకో టౌన్ లో కేవలం చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి ( వేస్ట్ టు ఎనర్జీ) అనేది మున్సిపల్ ఘన వ్యర్థాలను (మురికి చెత్త) ఇంధనంగా మార్చి విద్యుత్తును తయారు చేస్తారు. అలాగే రీసైక్లింగ్ ప్రక్రియ చేస్తారు అని తెలిపారు. సిద్దాపూర్ లో ఏకో టౌన్ ప్రతిపాదన వద్దని ఎమ్మెల్యే కోరుతున్నందున ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ప్రజలకు అనుకూలంగా నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలి





**● వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ ● ప్రధానమంత్రి మోదీకి మహిళా కాంగ్రెస్ నాయకుల పోస్ట్‌కార్డుల ఉద్యమం ● వర్ధన్నపేటలో 'ఆజ్ కరో.. అభి కరో'సంతకాల సేకరణ**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే26:** మహిళలకు రాజకీయ రంగంలో సముచిత ప్రాతినిధ్యం కల్పించేందుకు ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా తక్షణమే అమలు చేయాలని వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ డిమాండ్ చేశారు.ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా,రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆదేశాల మేరకు.. వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆజ్ కరో.. అభి కరో(తక్షణమే మహిళా రిజర్వేషన్ అమలు చేయాలి) నినాదంతో పోస్ట్‌కార్డుల సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ ముఖ్య అతిథిగా హాజరై, ప్రధాని నరేంద్ర మోదీకి పంపే పోస్ట్‌కార్డులపై సంతకాలు చేశారు.

**నిర్ణయాత్మక స్థానాల్లో మహిళలుండాలి:** ఈ సందర్భంగా కర్నాటి పార్వతమ్మ మాట్లాడుతూ.. దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న మహిళలకు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం లేకపోవడం విచారకరమన్నారు. నిర్ణయాత్మక స్థానాల్లో మహిళల సంఖ్య పెరిగితేనే సమాజం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని, మహిళా సాధికారతకు చట్టబద్ధ హామీ అవసరమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న మహిళల ఆకాంక్షలను కేంద్ర ప్రభుత్వం గౌరవించాలని, పోస్ట్‌కార్డుల ఉద్యమం ద్వారా ప్రజాభిప్రాయాన్ని ప్రధానికి చేరవేస్తున్నామని తెలిపారు.

**చట్టసభల్లో ప్రాతినిధ్యం పెరగాలి** రిజర్వేషన్ల అమలుతోనే రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరిగి ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని కాంగ్రెస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళా సాధికారతకు నిజమైన అర్థం రావాలంటే ఈ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ మమత, వర్ధన్నపేట మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మరుపట్ల అరుణ సాయి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత, వరంగల్ ప్రధాన కార్యదర్శి కర్ర మాలతి సువర్ణ, డిస్ట్రిక్ట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మమత శ్రీనివాస్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామరపు శిరీష, కార్యదర్శి బుర్రి సునీత, రజిత, పాశాల అరుణతో పాటు పలువురు మహిళా సర్పంచులు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకురాళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏన్కూర్‌లో యదేచ్ఛగా ఎన్‌ఎస్పి కాలువ కట్ట మట్టి తోలకాలు

● ఎలాంటి అనుమతులు లేవు అంటున్న అధికారులు ● గత అనుమతులనే సాకుగా చూపుతున్న కాంట్రాక్టర్ ● సిరిపురం కెనాల్ కాలువ మరమ్మత్తుల కోసమే మట్టి తవ్వకాలు అంటూ బుకాయింపు ● ఒక కాలువ నిర్మాణం కోసం మరొక కాలువను తొలిచేస్తున్న వైనం ● మామూళ్ల మత్తులో రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు



**తొలి అక్షరం/ఏన్కూర్ మే 26:** ఏన్కూర్ మండలంలో కాలువ కట్ట మట్టితోలకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఎలాంటి తాజా అనుమతులు లేవని సంబంధిత అధికారులు చెబుతున్నప్పటికీ, కాంట్రాక్టర్ మాత్రం గతంలో పొందిన అనుమతులనే అడ్డుపెట్టుకుని భారీ యంత్రాలతో మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. సిరిపురం కెనాల్ కాలువ మరమ్మత్తుల కోసమే ఈ మట్టి తరలింపులు చేస్తున్నామని కాంట్రాక్టర్ వర్గాలు చెబుతున్నా, వాస్తవానికి ఒక కాలువ నిర్మాణం కోసం మరో కాలువ కట్టను ధ్వంసం చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. కాలువ కట్ట బలహీనపడితే భవిష్యత్తులో నీటి సరఫరాపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు మాత్రం పరిస్థితిని చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మామూళ్ల మత్తులో అధికారులు నిద్రపోతున్నారు అంటూ స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. అనుమతులు లేకుండా జరుగుతున్న తవ్వకాలను వెంటనే నిలిపివేసి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సైడ్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

● మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి

● మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్



**తొలి అక్షరం/నెక్కొండ మే 26:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రంలో దొంతి మాధవ రెడ్డి ఆశీషులతో ఎస్సీ సాబ్ ప్లాన్ నిధుల నుండి సుమారు 12 లక్షలతో అలవాల స్వామీ ఇంటి దగ్గర నుండి రాజ్ మహ్మద్ ఇంటివరకు సైడ్ డ్రైనేజ్ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి , సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం శ్రావణి ప్రశాంత్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ,జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మాజీ పిఎసిఎస్ చైర్మెన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, నర్సంపేట ఏ జి పి బండి శివ కుమార్,వార్డు మెంబెర్స్ మోటం మౌనిక కృష్ణం రాజు,మహ్మద్ అమీర్,భూక్యా రవి,బొమ్మెర బోయిన రమేష్, డాక్టర్ సాంబయ్య,ఈదునూరి ప్రభాకర్,ఈదునూరి రవి, వడ్డురి కుమార్, డాక్టర్ కుమారస్వామి,తాటికాయల యాకయ్య,కిషన్ రెడ్డి, పలుసం ముత్తయ్య,పొలిశెట్టి ప్రతాప్,ఎండీ మియ తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బ శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన ఆర్యవైశ్య సంఘ నాయకులు



**తొలి అక్షరం/నెక్కొండ మే 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ వారి తల్లి దుబ్బ వీరలక్ష్మీ ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో, నెక్కొండ మండల ఆర్యవైశ్య సంఘ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దుబ్బ వీరలక్ష్మీ, మృతి ఆర్యవైశ్య సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని భరించే మనోధైర్యం కలగాలని ప్రార్థించారు. పరామర్శ కార్యక్రమంలో నెక్కొండ మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు తాటిపల్లి శివకుమార్, పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, మండల కార్యదర్శి భూపతి వీరన్న, నెక్కొండ వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు తాళ్లూరి నరసింహ స్వామి, జిల్లా కార్యదర్శి దేసూ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరచెరువు కట్టపైన గుంతలు పూడ్చిన సర్పంచ్

- చెరువు ముందు తండా సర్పంచ్ కునుసోతు మంగమ్మ- శ్రీనివాస్.





**తొలి అక్షరం/నెక్కొండ మే 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చెరువు ముందు తండా కు వెళ్లే ఊరచెరువు కట్ట పైన ఎత్తు ఒంపులతో కూడిన గుంతలు వర్షం వస్తే బురదమయంగా మారే చోట్లలో చెరువు కట్ట పై మరమత్తు పనులను మొరంతో నేర్పి చదును చేసిన చెరువు ముందు తండా సర్పంచ్ కునుసోతు మంగమ్మ –శ్రీనివాస్ ఉప సర్పంచ్, మూడు మంగమ్మ –రాజేందర్, రాంబాబు జానీ, హరిలాల్, బిక్కు, కరోబార్ సంతోష్, కునుసోతు సుధాకర్, భూక్య బాలు, నవీన్ లు పాల్గొన్నారు.

## వీఓఏల సమస్యను తక్షణమే పరిష్కరించాలి

● ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన లకావత్ గిరిబాబు






**తొలి అక్షరం/ఏన్కూర్ మే 26:** ఏన్కూర్‌లో గత నాలుగు రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న దీక్షా శిబిరాన్ని మంగళవారం నాడు బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు గారు బీఆర్ఎస్ పార్టీ తరుపున సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న గ్రామదీపికలు పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తుందని అన్నారు. వేతనాలు పెంచకపోవడంతో శ్రమ దోపిడి గురి చేస్తున్నారని, వారి యొక్క శ్రమను దోచుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది మంది గ్రామదీపికలు గత నాలుగు రోజులుగా వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శాంతియుతంగా నిరవధిక నిరహార దీక్ష చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు కూడా స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం శోచనీయమని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారికి వేతనాలు పెంచాలని, హెల్త్ పాలసీ అమలుపరచాలని, సీనియారిటీ ప్రాతిపదికన గ్రామదీపికలను సిసిలుగా గుర్తించాలని అన్నారు. హెచ్ఆర్ పాలసీని కూడా అమలు చేయాలని, గౌరవ వేతనం కాకుండా వారికి రూ.20వేలు మంజూరు చేయాలని, గ్రామదీపికలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామదీపికల సమస్యలను పరిష్కారం అయ్యేంత వరకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ మండల నాయకులు భుక్యా వినోద్ కుమార్, భుక్యా ధర్మా నాయక్, గుగులోత్ మజిలాల్, రాచబంటి వీరభద్రం, షేక్ చాంద్ పాషా, షేక్ బాజీ, కడియాల సుధాకర్, గిద్దిగిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యోగా సేవలతో గ్రామ హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన తవిశి స్వరూప


● చిన్న నాగారం ప్రజలను శోకసంద్రంలో ముంచిన యోగా ఉపాసకురాలి మరణం ● సేవాభావం, ఆధ్యాత్మికత, మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచిన స్వరూపకు ఘన నివాళులు



**తొలి అక్షరం/ఇనుగుర్తి మే 26:** ఇనుగుర్తి మండలం చిన్న నాగారం గ్రామానికి చెందిన ప్రముఖ యోగా ఉపాసకురాలు తవిశి స్వరూప(59) హైదరాబాద్‌లోని తన కుమారుడు నిశాంత్ నివాసంలో తుదిశ్వాస విడిచారు. గత నెల రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె కుమారుని ఇంటిలో చికిత్స పొందుతూ కన్నుమూయడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సీనియర్ యోగా ఉపాసకులు, రమణానంద స్వామి శిష్యులు అయిన తవిశి దుర్వాసు సతీమణి స్వరూప గ్రామ ప్రజల్లో యోగా, ధ్యానం, ఆధ్యాత్మిక జీవన విధానంపై విశేష చైతన్యం తీసుకువచ్చారు. ప్రముఖ యోగా గురువు బిక్షమయ్య ఆధ్వర్యంలోని సత్యసాయి ధ్యాన మండలి సహకారంతో చిన్న నాగారంలో పలుమార్లు యోగా శిబిరాలు నిర్వహించి అనేక మందికి ఆరోగ్య చైతన్యం కల్పించారు. స్వరూపదుర్వాసు దంపతులు గ్రామంలో కిరాణా దుకాణం నిర్వహిస్తూ ప్రజలతో ఎంతో ఆప్యాయంగా మెలిగేవారు. గ్రామ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములై "తలలో నాలుకలా" అందరితో మమేకమై జీవించారు. వారి సేవా భావం, మృదుస్వభావం కారణంగా గ్రామ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. గత నాలుగేళ్లుగా భువనగిరి సమీపంలోని నాగిరెడ్డిపల్లి రమణానంద స్వామి ఆశ్రమంలో గురుసన్నిధిలో ఆధ్యాత్మిక జీవితం గడుపుతూ భక్తి మార్గంలో కొనసాగుతున్నారు. స్వరూప మృతి వార్త తెలిసిన వెంటనే గ్రామ ప్రజలు, స్నేహితులు, శిష్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మాజీ సర్పంచ్ గాయపు జయపాల్ రెడ్డి, ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు తవిశి శివప్రసాద్, జిల్లా నాయకులు మిత్తింటి బాలకృష్ణ, మాలె రమేష్, జర్నలిస్టులు పంజాల వాసుదేవ గౌడ్, బొలగాని యాకయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకుడు బైరు శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఆమె మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. "స్వరూప అక్క లాంటి సేవాభావం గల మహిళను కోల్పోవడం చిన్న నాగారం గ్రామానికి తీరని లోటు. ఆమె చిరునవ్వు, ఆధ్యాత్మిక చింతన, ప్రజల పట్ల చూపిన మమకారం ఎప్పటికీ మరిచిపోలేం" అంటూ గ్రామస్తులు కన్నీటి నివాళులు అర్పించారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శికి పెళ్లిరోజు శుభాకాంక్షలు

● బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్






**తొలి అక్షరం/నెక్కొండ మే 26:** వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, వారి సతీమణి, చంద్రుగొండ గ్రామ సర్పంచ్ అయినటువంటి శ్రీమతి బక్కి కవిత దంపతులిద్దరికీ హృదయ పూర్వక పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న బంజరపల్లి సర్పంచ్ బుక్య రమేష్ రాథోడ్ . ఉపసర్పంచ్ ఎర్ర సుజాత– రాజు, నెక్కొండ మండల ముద్దుబిడ్డ మండల ప్రజల మనిషి ప్రజా జీవితం సాధిస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్ అన్న దంపతులకు హృదయపూర్వక పెళ్లిరోజు శుభాకాంక్షలు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**తొలి అక్షరం/నెక్కొండ మే 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ముదిగొండ గ్రామం మాజీ సర్పంచ్ కొర్లపాటి ప్రభాకర్ కుమారుడు రఘువరన్–నిత్య ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీరాజ్ మెంబర్ గటిక అజయ్ కుమార్,నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, సర్పంచ్ పున్నం రంగారెడ్డి,మాజీ సర్పంచులు బొల్లెబోయిన వీరస్వామి శీలం వెంకన్న,నాయకులు ఈదునూరి వెంకన్న,ధర్మారెడ్డి,సోల్లెటి రవి,తదితరులు పాల్గొన్నారు.

## ఎండాకాలం ప్రజలకు నీటి ఏద్దటి లేకుండా చేస్తున్న నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్




**తొలి అక్షరం/నెక్కొండ మే 26:** వరంగల్ జిల్లా నెక్కొండ గ్రామపంచాయతీ పరిధిలోని అప్పలరావుపేట రోడ్డులో ఉన్న వాటర్ ట్యాంక్ దగ్గర పైప్ లైన్ లీకేజీ అయినా దానిని మరమ్మతు పనులను చేయిస్తున్న నెక్కొండ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, వార్డు సభ్యులు మహమ్మద్ అమీర్, భూక్యరవి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగం ప్రశాంత్,మౌటం కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శికి పెళ్లిరోజు శుభాకాంక్షలు

- చెరువు ముందు తండా సర్పంచ్ కునుసోతు మంగమ్మ -శ్రీనివాస్





**తొలి అక్షరం/నెక్కొండ మే 26:** వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, వారి సతీమణి,చంద్రుగొండ గ్రామ సర్పంచ్ అయినటువంటి శ్రీమతి బక్కి కవిత దంపతులిద్దరికీ హృదయ పూర్వక పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న చెరువు ముందు తండా సర్పంచ్ కునుసోతు మంగమ్మ– శ్రీనివాస్. నెక్కొండ మండల ముద్దుబిడ్డ మండల ప్రజల మనిషి ప్రజా జీవితం సాధిస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్ అన్న దంపతులకు హృదయపూర్వక పెళ్లిరోజు శుభాకాంక్షలు.

## మంచినీటి బోరు పనులను పరిశీలించిన విక్రమ్



**తొలి అక్షరం/రామన్నపేట మే 26:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలోఅవుసలి కుంటలో గల గ్రామపంచాయతి బోర్ మోటార్ పూర్తిగా చెడిపోవడంతో గ్రామ ప్రజలకు నీటి సమస్యలు తలెత్తకుండా తక్షణమే నూతన మోటార్ ని అమర్చి ప్రజలకు నీటి సమస్యలు తలెత్తకుండా పరిష్కారం చేయించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మాతృవియోగంతో విషాదంలో బాలాజీ నాయక్ కుటుంబం.. అండగా నిలిచిన మాలోతు కవిత

**చిన్ననాగారంలో భావోద్వేగ వాతావరణం.. స్వర్గీయ భూక్య ద్వాలికి ఘన నివాళులు**

**కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ ఎంపీ.. "ధైర్యమే మీకు బలం" అంటూ భరోసా**



**తొలి అక్షరం/ఇనుగుర్తి మే 26:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భూక్య బాలాజీ నాయక్‌కు ఇటీవల మాతృ వియోగం సంభవించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత మంగళవారం చిన్ననాగారం గ్రామానికి చేరుకొని బాలాజీ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట స్నేహితురాలు కటికనేని హరిత కూడా ఉన్నారు.ఈ సందర్భంగా స్వర్గీయ భూక్య ద్వాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ద్వాలి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాలోతు కవిత, బాలాజీ నాయక్‌తో పాటు ఆయన సోదరులు ఉషా, లచ్చు మరియు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ క్లిష్ట సమయంలో మనోధైర్యంతో ఉండాలని, కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.పరామర్శ కార్యక్రమంలో వార్డు సభ్యులు చెడుపాక సురేష్, బండారి శ్రీనివాస్ రెడ్డి, బైరు పటేల్ కొమురయ్య గౌడ్, మద్దెర సుధాకర్ గౌడ్, చెడుపాక యాకూబ్, గుడాల చంద్రారెడ్డి, వడపల్లి కొండయ్య గౌడ్, గుండ్ల వెంకన్న, బొబ్బల ముత్తయ్య యాదవ్, చెడుపాక యాకన్న తదితరులు పాల్గొని స్వర్గీయ ద్వాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు



**తొలి అక్షరం/నర్సింహులపేట,మే 26 :** ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు సరఫరా చేయాలని, అధిక ధరలకు విక్రయించినా లేదా స్టాక్స్ బ్లాక్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని నర్సింహులపేట ఎస్సై భానోత్ వెంకన్న, మండల వ్యవసాయ అధికారి (ఏఓ) వినయ్ కుమార్ హెచ్చరించారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఫెర్టిలైజర్ డీలర్లు, ముఖ్యంగా ఎరువుల వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసే అవకాశాలు ఉండడంతో రైతులు సాగు పనులకు సిద్ధమవుతున్నారని, రైతుల అవసరాలకు అనుగుణంగా తగినంత ఎరువుల నిల్వలు ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.రైతుల నుంచి ఆధార్ కార్డు, పాస్బుక్ జిరాక్స్ ప్రతులనునుంచిసేకరించి, వారి అవసరానికి అనుగుణంగా మొదటి,రెండో, మూడో విడతల వారీగా ఎరువులు సరఫరాచేయాలని ఆదేశించారు. ప్రతి విక్రయంలో ఆధార్‌ధృవీకరణ తప్పనిసరిగా నిర్వహించాలని స్పష్టంచేశారు.అలాగే దుకాణాల ముందు విత్తనాలు, ఎరువులు,పురుగుమందుల స్టాక్ వివరాలను రైతుల సౌకర్యార్థంస్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. రైతులకుఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరిస్తే చట్టపరమైనచర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మౌనిక, పెట్ లేజర్ యజమానులు పాల్గొన్నారు.

# ఇటీవల తెలంగాణ రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే దొంతి



**తొలి అక్షరం/నెక్కొండ మే 26:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నుండి ఇటీవల తెలంగాణ రాష్ట్ర డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ ని కలిసి శాలువాతో సత్కరించి పుష్పవిత్యం అందించిన , నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన సమర్థ నాయకత్వం కొనసాగాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.

# లక్షన్నర విలువ కలిగిన ఎద్దు.. పిడుగు పాటుకు మృతి

**• దిక్కుతోచని స్థితిలో రైతు పోషబోయిన ఎర్రయ్య**

**తొలి అక్షరం/రామన్నపేట మే 26:** రామన్నపేట మండలం జనంపల్లి గ్రామంలో మంగళవారం కురిసిన ఈదురుగాలులతో కూడిన వర్షం రైతు కుటుంబంలో విషాదం నింపింది. గ్రామానికి చెందిన పోషబోయిన ఎర్రయ్యకు చెందిన ఎద్దు పిడుగుపాటుకు మృతి చెందింది.మంగళవారం ఒక్కసారిగా వాతావరణం మారి ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఈ సమయంలో మెరుపులతో పాటు పిడుగు పడటంతో పొలంలో ఉన్న ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.బ్రతుకుదెరువు కోసం ఇటీవలే రెండు లక్షల రూపాయలకు పైగా జత ఎడ్లను కొనుగోలు చేసిన లక్షన్నర విలువ కలిగిన ఎద్దు మృతి చెందడంతో రైతు ఎర్రయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం ఆదుకుని నష్టపరిహారం అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.




# చిన్నయ్య గారి గణేష్ యాదిలో చేరగని నీ జ్ఞాపకాలు కన్నీటి సంద్రాలు..

**• గణేష్ జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ..**





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 26:** ఫరూఖ్ నగర్ మండలం పరిధిలోని బూర్గుల గ్రామానికి చెందిన కీశే చిన్నయ్యగారి గణేష్ పుట్టినరోజు సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోనీ నవోదయ వృద్ధాశ్రమంలో మంగళవారం సేవా కార్యక్రమం నిర్వహించారు. కీ.శే. గణేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు వృద్ధులకు అన్నదానం చేసి ప్రభుత్వం ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని చిన్నయ్య గారి ఎల్లయ్య నీలమ్మ దంపతులు తమ కుమారులు రాజేందర్ శ్రీనివాస్ దంపతులు మరియు స్నేహితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు రుచికరమైన భోజనం అందించి, ప్రభుత్వం ఆస్పత్రిలో పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులు, నిర్వాహకులు కుటుంబ సభ్యుల సేవాభావాన్ని ప్రశంసించారు. గణేష్ జన్మదినం సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని వారు తెలిపారు. వృద్ధాశ్రమాల్లో అన్నదానం చేయడం పుణ్యప్రదమైనదే కాక సామాజిక బాధ్యతను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. తమ ప్రియమైన వారి జ్ఞాపకార్థం వృద్ధులకు భోజనం, పండ్లు అందించడం ద్వారా ఆత్మశాంతి లభించడంతో పాటు సమాజంలో సానుకూలత, కరుణ, ఆనందం పెరుగుతాయని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ వేడుకల సందర్భంగా వృద్ధాశ్రమాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ బూర్గుల రమేష్, యాదగిరి, కుమార్, మధు రాజేందర్ శివాలీల,పూజ శ్రీనివాస్ వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కిషోరా బాలికలకు అవగాహన సదస్సు



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 26:** ఫరూఖ్ నగర్ మండలం, గిరాయ గుట్ట తండా గ్రామ పంచాయతీ లో ప్రజా పాలనా 99 రోజుల ప్రగతి ప్రణాళిక లో భాగముగా సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ ఆధ్వర్యంలో కిశోరా బాల బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ గారు మాట్లాడుతూ బాలికలు శారీరకంగా బలంగా ఉండాలి అంటే పౌష్టికాహారం తీసుకోవాలని, శారీరకంగా దృఢంగా, మానసికంగా బలంగా ఉండాలి అంటే వ్యాయామం చేయాలని అలాగే సమాజంలో ఎదగాలన్న నేటి ప్రపంచంతో పోటీ పడాలంటే చదువు చాలా అవసరం కాబట్టి చదువు తోనే జీవితంలో స్థిర పడాలి. అలాగే బాల్య వివాహాలు చేసుకోవడం నేరం కాబట్టి బాల్య వివాహాలు కు దూరంగా ఉండాలని సూచించారు . విషయ అవగాహన కలిగించి బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్, పంచాయతీ కార్యదర్శి మల్లేష్, ఉప సర్పంచ్ రాజు, పూజారి పెంటూ వార్డు సభ్యులు రాణి పాండు, రాజు, మౌనిక రమేష్, కుమార్,సరిత నరేష్ బాబు, సువర్ణ మురళి, సరిత కిషన్, యువకులు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి అభినందనలు తెలిపిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 26:** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గ సభ్యుల పనితీరుపై కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి సోమనాథ్ ప్రకటించిన మంత్రుల పనితీరు, ఫైల్స్ క్లియర్ చేయడం, అభివృద్ధి ర్యాంకుల జాబితాలో కేంద్ర మంత్రి శ్రీ జి కిషన్ రెడ్డి దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం అభినందనీయమని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.ఢిల్లీలో వారి నివాసంలో జి కిషన్ రెడ్డిను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సేవలో కిషన్ రెడ్డి గారు చూపుతున్న నిబద్ధత, నిజాయితీ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో సమర్థత, ప్రజలతో నిరంతర అనుసంధానం వల్లే ఈ గుర్తింపు లభించిందని అన్నారు. దేశవ్యాప్తంగా ఉత్తమ ర్యాంకు సాధించిన మంత్రుల జాబితాలో తొలి వరుసలో నిలవడం తెలుగు ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా కిషన్ రెడ్డి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# ఆత్మరక్షణ కొరకు కుంగ్ ఫు, కరాటే ముఖ్యం

**న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 26:** ప్రస్తుత పరిస్థితుల్లో సమాజం లో మహిళలు, చిన్న పిల్లలు బయటికి పోవాలంటే నే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. నిత్యం ఎదో ఒకచోట మహిళలపై, చిన్న పిల్లలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయి. పిల్లల్ని బయటకు పంపాలంటే తల్లితండ్రులు భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. మరి ఇప్పుడు దానికి పరిష్కారం ఏంటి అని అనుకుంటున్నారా అయితే చింతించాల్సిన అవసరం లేదు. మీ పిల్లల్ని కుంగ్ ఫు, కరాటే లాంటి శిక్షణ ఇప్పించండి ఆత్మరక్షణ కొరకు ఇది ఎంతో దోహద పడుతుంది. కుంగ్ ఫు నేర్చుకోవడం ద్వారా పిల్లల్లో మనోధైర్యం, దేహాదారుద్యం, మెరుగు పడి తమను తాము రక్షించుకోవడానికి వీలు కలుగుతుంది. మరి ఇంకా ఆలస్యం ఎందుకు మీ పిల్లల్ని వెంటనే న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ లో చేర్పించండి వారి భవిష్యత్తు మెరుగు పరచండి.అడ్రస్ : సత్యనారాయణ టెంపుల్, పరిగి రోడ్ షాద్ నగర్.

# ఉపాధి హామీ పని స్థలంలో దంపతుల షష్టిపూర్తి



**తొలి అక్షరం/నర్సింహులపేట మే 26:** నర్సింహులపేట మండలంలో అరుదైన వేడుక జరిగింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పని స్థలంలో ఆకుతోట జయమ్మ, సోమయ్య దంపతుల షష్టిపూర్తి వేడుకలను తోటి కూలీలు ఘనంగా నిర్వహించారు. శ్రమజీవులంతా ఒక్కటై ఉపాధి హామీ పని ప్రదేశంలోనే ఈ దంపతులకు నూతన వస్త్రాలను అందజేసి, పూలమాలలతో సన్మానించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ అపూర్వ వేడుక స్థానికంగా అందరినీ ఆకట్టుకుంది.

# వలిగొండలో వివోఏల సమ్మె



**తొలి అక్షరం/వలిగొండ, మే 26:** వలిగొండ మండల సమాఖ్య కార్యాలయం ముందు వివోఏలు 8వ రోజు సమ్మె కొనసాగించారు.సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. వలిగొండ మండల సమాఖ్య కార్యాలయం ముందు వివోఏలు 8వ రోజు సమ్మె కొనసాగించారు.సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# హ్యాపీ బర్త్ డే శివ..!

**• రిపోర్టర్ శివకు ఆశీస్సులు అందజేసిన ఎమ్మెల్యే శంకర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 26:** షాద్ నగర్ యువ జర్నలిస్టు శివకుమార్ గౌడ్ అలియాస్ సిటీ కేబుల్ శివ జన్మదిన పురస్కరించుకొని తనకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలుసుకొని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా శివకు ఎమ్మెల్యే శాలువా కప్పి స్వీట్ తినిపించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా అభినందిస్తూ ఆకాంక్షించారు. కాంగ్రెస్ నాయకులు ముబారక్ అలీఖాన్, కొత్తూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చంద్ర శేఖర్, శేఖర్ రెడ్డి తదితరులు ఈ సందర్భంగా శివకు శుభాకాంక్షలు తెలిపారు.

# నందిగామలో మహిళా వారోత్సవాలు

**- సర్పంచ్ గొమ్ము కృష్ణకిశోర బాలికలు సోషల్‌మీడియా నుంచి దూరం ఉండాలి**




**తొలి అక్షరం/షాద్ నగర్, మే 26:** నందిగామ మండల కేంద్రంలో గల మహిళా సమాఖ్య కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా " మహిళ వారోత్సవాలు " జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందిగామ గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ హాజరు అయి మాట్లాడుతూ 14 – 18 సం,, రాలు మధ్య వయస్సు గల కిశోరా బాలికలు సోషల్ మీడియా ఇన్ స్టా గ్రామ్ , ఫేస్ బుక్ వలలో పడొద్దు అని చూయించారు. పిల్లల కు, తల్లిదండ్రుల కు కౌన్సెలింగ్ ఇచ్చి అప్రమత్తశీ చెయ్యాలన్నారు, ఆదేవిదంగా బాల్యవివాహాలు అరికట్టాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ మండల ఎపియం భగవంతు , ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్ , వార్డ్ సభ్యులు అగ్గి ప్రసాద్ , బొమ్మగల నర్సింహులు , శివగళ్ల సురేష్ , సమాఖ్య కార్యదర్శి అరుంధతి , అంగన్వాడీ టీచర్లు సుజాత, వరలక్ష్మి, కమలమ్మ, ఆశావర్కర్లు నీలమ్మ ,నవనీత , సీసీ అర్చన , సీబీవో ఆడిటర్ యాదగిరి ,వివోఏలు శోభ , లక్ష్మి , రేణుక , మరియు కిశోరా బాలికలు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించే వరకు ఉద్యమం

- ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి పి. రఘునాయక్
- పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యుడి పాలిట శాపం
- మహబూబ్ నగర్ పార్లమెంటరీ నియోజకవర్గ నేత పురుషోత్తం రెడ్డి
- షాద్ నగర్ ఆర్డీవో కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ధర్నా
- ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించిన కాంగ్రెస్ శ్రేణులు
- పెట్రోల్ డీజిల్ ధరలపై కాంగ్రెస్ కన్నెర్ర
- ఆందోళనకు తరలివచ్చిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 26:** పెరిగిన పెట్రోల్, డీజిల్ధరలు తగ్గించేవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ను నిరసిస్తూ మంగళవారం షాద్ నగర్ నియోజక వర్గ కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఫరూక్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నలమోని శ్రీధర్ తదితరుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలపై ఆర్డిఓ కార్యాలయం ముందు నినాదాలతో ఆందోళన చేశారు. మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం కోఆర్డినేటర్ రఘునాయక్, మండల పార్టీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి రమేష్, జాకారం చంద్రశేఖర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, జండాగూడెం సుదర్శన్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు, మహిళా విభాగం నాయకురాళ్ళు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆడియో సరితకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి. రఘునాయక్ మాట్లాడుతూ పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యుడి పాలిట శాపంగా మారాయని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రజల సంక్షేమాన్ని ఏనాడు పట్టించు కోలేదని ఆరోపించారు. దాన్యం కొనుగోలులో ఎఫ్సీఐ పూర్తిగా విఫలమైందని, మొక్క జొన్నకు మద్దతు ధర ప్రకటించి కేంద్రం చేతులు దులుపుకుందని విమర్శిం చారు. బంగారం కొనద్దని, పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించాలని పేర్కొంటున్న మోదీ మాత్రం లక్షల రూపాయల సూట్ వేసుకొని దేశాలు తిరుగుతున్నాడని ఆరోపించారు. యువజన కాంగ్రెస్ నాయకుడు మండల పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మత రాజకీయాలతో పబ్బం గడుపుతుందని విమర్శించారు. భవిష్యత్తులో బిజెపి నాయకులను ప్రజలు అడ్డుకుంటారని కాంగ్రెస్ పార్టీ కూడా గ్రామాల్లో తిరగనివ్వకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి బిజెపి ప్రభుత్వం వేడుక చూస్తుందని త్వరలోనే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మార్కెట్లో పనికిమాలిన రాజకీయాలు బిజెపి చేస్తుందని గతంలో నల్ల చట్టాలు తీసుకువచ్చి రైతుల నడ్డి విరిచిన బిజెపి నాయకులు సిగ్గుపడాలని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ అబద్దపు హామీలతో కాల యాపన చేస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు ఎన్నికల తర్వాత పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచబోమని మాట్లాడిన ప్రధాని నరేంద్రమోదీ మాట తప్పారన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల వరకు దేశప్రజలను నమ్మించిన మోదీ, ఎన్నికలు పూర్తవగానే ధరలు పెంచేశారని ఆరోపించారు. కేంద్రప్రభుత్వం 28లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిందని, నీట్పరీక్ష రద్దు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. కేంద్రం ప్రజలపై భారం మోపడం దారుణం అన్నారు. ఈ ఆందోళనలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, వైస్ చైర్మన్ అందే మోహన్, కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం కోఆర్డినేటర్ రఘు నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, అన్మాగల్ల రమేష్ , జాకరాం చంద్రశేఖర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, పట్టణ అధ్యక్షుడు నల్లమోనీ శ్రీధర్, జాండ గూడెం సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నేతలు, చల్లా శ్రీకాంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,ఇబ్రహీం, ఖాదర్ ఘోరీ సర్పంచుల చించెడ్ శ్రీనివాస్ , ఆర్ బాబు నాయక్, ,కొమ్ము కృష్ణ, అయ్యవారి పల్లి గోపాల్ రెడ్డి, మంకల శ్రీశైలం, నర్సింహులు, తేజ్య నాయక్,కౌన్సిలర్ల బచ్చలి నరేష్, మురళి మోహన్ , కోప్పునుర్ ప్రవీణ్, సొలిపూర్ అనిల్,నేతలు తుపాకుల శేఖర్, జాంగారి రవి, లింగారెడ్డి గూడ అశోక్, ఖదీర్, గిరిజన నేత శ్రీను నాయక్, బుడ్డ నర్సింహులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్ణ కర్ , నర్సింహులు, సురేష్ గౌడ్,సొలీపుర్ శ్రీశైలం గౌడ్, జాంగారి జంగయ్య, చిన్న, ముభరక్ అలీ, కరోల్ల సురేందర్,దాఖం మనీష్, బాల గంగాధర్, చించెడ్ అనంతం, హైదర్ ఘోరీ, మల్లేష్ గౌడ్, మల్లరెడ్డి, నిరటి వాసు, సుమన్ నాయక్, భాస్కర్ నాయక్,మార్గం రాజేష్ , రోమియో రమేష్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సింగాపగ అనిల్ కుమార్ , మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగి సాయిలు, భాస్కర్,గణేష్ నాయక్, రాజు నాయక్, కటి కేల తిరుపతి యాదవ్,కావాలి నర్సింహులు, కెవిఎం, మహేష్ యాదవ్, రమేష్, మహిళ నేతలు నాగమణి, గుండె రాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బజానా తండాలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

- కమ్యూనిటీ కాంటాక్ట్ లో 120 ఇళ్ల సోదాలు
- గుడుంబా, నల్లబెల్లం స్వాధీనం
- పత్రాలు లేని 15 వాహనాల సీజ్
- మహబూబాబాద్ రూరల్ సీఐ అంజలి






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే26:** అసాంఘిక కార్యకలాపాల నివారణే ధ్యేయంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.శబరీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసులు మంగళవారం తెల్లవారుజామున ఉక్కుపాదం మోపారు.రూరల్ సీఐ అంజలి ఆధ్వర్యంలో రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బజానా తండా గ్రామంలో ఈ రోజు తెల్లవారుజామున 5.20 గంటల నుండి ఉదయం 7.30 గంటల వరకు ముమ్మరంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా గ్రామంలోని సుమారు 120 ఇళ్లను, వాటి పరిసర ప్రాంతాలను పోలీస్ బలగాలు క్షుణ్ణంగా సోదా చేశాయి. సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న 15 వాహనాలను పోలీసులు గుర్తించి సీజ్ చేశారు.

**భారీగా గుడుంబా సామాగ్రి పట్టివేత.. ఊట ధ్వంసం:**

సోదాల సమయంలో తండాలో అక్రమంగా నిల్వ ఉంచిన గుడుంబా సామాగ్రిని పోలీసులు పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాటిలో: నల్ల బెల్లం: 100 కిలోలు గుడుంబా: 20 లీటర్లు పట్టిక: 20 కిలోలు బీర్ బాటిళ్లు: 16 వీటితో పాటు గుడుంబా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన సుమారు 200 లీటర్ల బెల్లం ఊటను పోలీసులు అక్కడికక్కడే పారబోసి ధ్వంసం చేశారు. పట్టుబడిన వస్తువులకు సంబంధించి బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు సీఐ అంజలి స్పష్టం చేశారు.

**అసాంఘిక కార్యకలాపాలపై సమాచారమివ్వండి:**

తనిఖీల అనంతరం సీఐ గ్రామస్తులతో ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలపై అవగాహన కల్పించారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్ ఘటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ప్రస్తుత కాలంలో యువతను పీడిస్తున్న గంజాయి దుష్ప్రభావాలు, సైబర్ నేరాల ఉచ్చులో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గ్రామాల రక్షణకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో కీలకమన్నారు. తండాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా.. గంజాయి విక్రయాలు, గుడుంబా తయారీ వంటి అసాంఘిక పనులకు పాల్పడినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచుతామన్నారు.ఈ ముమ్మర తనిఖీల్లో సర్కిల్ ఫోర్స్, క్యూఆర్టీ ఫోర్స్, ఏఆర్ మహిళా పోలీస్ సిబ్బందితో కలిపి మొత్తం 40 మంది పోలీస్ సిబ్బంది పాల్గొని తండాను జల్లెడ పట్టారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు

- ఉప్పల్ పోలీసుల స్పెషల్ డ్రైవ్
- 32 ఈ-పెట్టీ కేసులు నమోదు
- రూ. 16వేల జరిమానా వసూలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే26:** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఉప్పల్ పోలీసులు నగరంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.నిబంధనలను ఉల్లంఘించి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై, అనుమతించిన సమయం కంటే అదనంగా వ్యాపార సముదాయాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు.ఈ ప్రత్యేక తనిఖీల్లో భాగంగా మొత్తం 32 ఈ-పెట్టీ కేసులు నమోదు చేసినట్లు ఉప్పల్ పోలీసులు వెల్లడించారు.

**నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించం:**


పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...రాత్రి సమయాల్లో రద్దీ ప్రాంతాలు,జంక్షన్ల వద్ద ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు.ఈ క్రమంలో రహదారుల పక్కన, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న 19 మందిపై కేసులు నమోదు చేశారు. అలాగే రాత్రి వేళల్లో నిర్ణీత సమయం ముగిసినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న 13 దుకాణాల యజమానులపై లేట్ నైట్ అవర్స్ వర్కింగ్ కింద కేసులు బుక్ చేశారు.

**రూ. 500 చొప్పున జరిమానా:**

పట్టుబడిన నిందితులందరినీ కోర్టు ముందు హాజరుపరచగా న్యాయస్థానం ఒక్కొక్కరికీ రూ. 500 చొప్పున మొత్తం రూ. 16వేల జరిమానా విధించింది. నిందితులు ఈ ఫైన్ మొత్తాన్ని చెల్లించినట్లు అధికారులు తెలిపారు. నగరంలో ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తూ, అర్ధరాత్రి వరకు దుకాణాలు తెరిచి ఉంచినా, బహిరంగంగా మద్యం సేవించినా చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా ఇటువంటి స్పెషల్ డ్రైవ్లు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# గంజాయి అడ్డాలపై నార్కోటిక్ డాగ్ 'మ్యాక్స్' పంజా

- కేసముద్రం పరిధిలో పోలీసుల ముమ్మర తనిఖీలు
- పొదలు, నిర్మానుష్య ప్రదేశాల్లో సోదాలు
- మత్తుకు బానిసై భవిష్యత్తును పాడుచేసుకోవద్దు: ఎస్పీ డా. శబరీష్ హెచ్చరిక





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే26:** యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు మరియు గంజాయి రవాణా, విక్రయాలకు అడ్డుకట్ట వేసేందుకు కేసముద్రం పోలీసులు మంగళవారం రంగంలోకి దిగారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక కూంబింగ్, తనిఖీలు చేపట్టారు.
ఈ తనిఖీల్లో నార్కోటిక్ డాగ్ (జాగిలం) మ్యాక్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేసముద్రం ఎస్సైలు కే. క్రాంతి కిరణ్, నరేష్ల ఆధ్వర్యంలో డాగ్ హ్యాండ్లర్ శివరాజ్, పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామ శివారు ప్రాంతాలు, చెట్ల పొదలు, రైల్వే ట్రాక్ పరిసరాలు, నిర్మానుష్య ప్రదేశాల ను జల్లెడ పట్టారు.యువత ఎక్కువగా గుమికూడే ప్రాంతాలు, గంజాయి సేవిస్తున్నట్లు అనుమానం ఉన్న ప్రదేశాలను 'మ్యాక్స్' సహాయంతో క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

**పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలి:**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.శబరీష్ మాట్లాడుతూ.. గంజాయి వంటి మత్తు పదార్థాలు యువత జీవితాలను నరకప్రాయం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. క్షణిక ఆనందం కోసం అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. పిల్లల ప్రవర్తనలో మార్పులను తల్లిదండ్రులు నిరంతరం గమనిస్తూ వారిపై నిఘా ఉంచాలన్నారు. యువత చదువు, ఉద్యోగం, క్రీడలు వంటి ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని సూచించారు. ఈ నెంబర్కు సమాచారం ఇవ్వండి: 8712656999 జిల్లాలో ఎక్కడైనా గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 8712656999 నెంబర్కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

**తప్పు చేస్తే కఠిన చర్యలు తప్పవు:**

ఎస్సై క్రాంతి కిరణ్ మాట్లాడుతూ.. కేసముద్రం పరిధిలో మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరైనా గంజాయి విక్రయిస్తూ లేదా సేవిస్తూ పట్టుబడితే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి తల్లిదండ్రుల ఆశలను నిలబెట్టాలన్నారు. పోలీస్ శాఖ చేపట్టిన మత్తు పదార్థాల నిర్మూలన కార్యక్రమానికి ప్రజలు, గ్రామస్థులు పూర్తి స్థాయిలో సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ ముమ్మర తనిఖీల్లో నార్కోటిక్ డాగ్ మ్యాక్స్, డాగ్ హ్యాండ్లర్ శివరాజ్,కేసముద్రం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

**ఆర్పిఐ (ఏ) జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్**



**తొలి అక్షరం/హైదరాబాద్, మే 26:** తెలంగాణలో త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీసీలకు42శాతం రిజర్వేషన్లు అమలు జరిగే విధంగా ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వర రావు గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఆర్పిఐ(ఏ) ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కుల ప్రకారం తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, గ్రేటర్ పరిధిలో జరగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా రిజర్వేషన్లను పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. మహిళల రాజకీయ సాధికారత కోసం 33 శాతం రిజర్వేషన్లు తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో సామాజిక న్యాయం, సమాన ప్రాతినిధ్యం అత్యంత కీలకమని, బీసీ వర్గాల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆర్పిఐ(ఏ) నేతలు టి.రాజ్ కుమార్, జగన్, శ్రవణ్, పాల్గొన్నారు.

# కోహ్లీ సరికొత్త రికార్డు..

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్, రన్ మెషిన్ విరాట్ కోహ్లీ ఖాతాలో మరో అద్భుతమైన మైలురాయి చేరింది. ఐపీఎల్ ప్రారంభమైన 2008 సీజన్ నుంచి ఆర్‌సీబీ జట్టుకు నమ్మకమైన పిల్లర్‌గా నిలిచిన కోహ్లీ, ఐపీఎల్ 2026 క్వాలిఫైయర్ 1 మ్యాచ్ ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించాడు. మే 26న ధర్మశాల వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న ఈ కీలక పోరులో బరిలోకి దిగడం ద్వారా, ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు ఆడిన దిగ్గజాల సరసన కోహ్లీ చోటు సంపాదించుకున్నాడు.ఐపీఎల్ చరిత్రను తిరగేస్తే విరాట్ కోహ్లీ పేరిట లేని రికార్డు అంటూ లేదు. ఈ మెగా టోర్నీలో ఇప్పటివరకు అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా కోహ్లీనే అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అతను మొత్తం 9218 పరుగులు చేసి ఎవరికీ అందనంత ఎత్తులో నిలిచాడు. అంతేకాదు, ఐపీఎల్‌లో అత్యధిక హాఫ్ సెంచరీలు (76 హాఫ్ సెంచరీలు) చేసిన రికార్డు కూడా కోహ్లీ పేరిటే ఉంది. అతని తర్వాత డేవిడ్ వార్నర్ ఉండగా, ప్రస్తుతం ఆడుతున్న యాక్టివ్ ప్లేయర్లలో కేఎల్ రాహుల్ 51 హాఫ్ సెంచరీలతో రెండో స్థానంలో ఉన్నాడు. ఈ గణాంకాలే ఐపీఎల్‌లో కోహ్లీ సృష్టించిన సామ్రాజ్యానికి అద్దం పడుతున్నాయి.తాజాగా గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న క్వాలిఫైయర్ 1 మ్యాచ్‌తో కలిపి విరాట్ కోహ్లీ తన కెరీర్‌లో 18వ ఐపీఎల్ ప్లేఆఫ్ మ్యాచ్



ఆడుతున్నాడు. దీనితో అతను శిఖర్ ధావన్, దినేష్ కార్తీక్, కీరన్ పొలార్డ్ వంటి దిగ్గజాల రికార్డును సమం చేశాడు. ఐపీఎల్ ప్లేఆఫ్స్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ 28 మ్యాచ్‌లతో టాప్‌లో ఉన్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో రవిచంద్రన్ అశ్విన్ (24 మ్యాచ్‌లు), సురేష్ రైనా (24 మ్యాచ్‌లు), రోహిత్ శర్మ (23 మ్యాచ్‌లు), అంబటి రాయుడు (23 మ్యాచ్‌లు), రవీంద్ర జడేజా (23 మ్యాచ్‌లు), డ్వేన్ బ్రావో (19 మ్యాచ్‌లు) ఉన్నారు. ఇప్పుడు వారి వెనుకే విరాట్ కోహ్లీ కూడా చేరిపోయాడు. ఐపీఎల్ నాకౌట్ స్టేజ్‌లో విరాట్ కోహ్లీ ప్రదర్శనపై భిన్నమైన రికార్డులు ఉన్నాయి. ఆర్‌సీబీ తరఫున అతను ఇప్పటివరకు 4 ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌లు ఆడాడు. ఫైనల్స్‌లో కోహ్లీ 34.75 సగటుతో, 126.36 స్ట్రైక్ రేట్‌తో పర్వాలేదనిపించేలా రాణించాడు. అయితే ఎలిమినేటర్ మ్యాచ్‌ల విషయానికి వస్తే మాత్రం కోహ్లీ ట్రాక్ రికార్డు అంత ఆశాజనకంగా లేదు. ఆడిన 5 ఎలిమినేటర్ మ్యాచ్‌లలో అతను కేవలం 23.00 సగటు, 108.49 పేలవమైన స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేశాడు. ఈ స్లో బ్యాటింగ్ కారణంగా గతంలో ఆర్‌సీబీ కొన్ని కీలక మ్యాచ్‌లలో ఓటమి పాలుకావాల్సి వచ్చింది. పాత రికార్డులు ఎలా ఉన్నప్పటికీ, ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్‌లో మాత్రం విరాట్ కోహ్లీ వీరవిహారం చేస్తున్నాడు. ఈ సీజన్‌లో ఆడిన 14 లీగ్ మ్యాచ్‌లలో అతను 50కి పైగా అద్భుతమైన సగటుతో, 162.03 స్కై-హై స్ట్రైక్ రేట్‌తో పరుగుల వరద పారించాడు. ఆర్‌సీబీ జట్టు వరుస విజయాలతో ప్లేఆఫ్స్ క్వాలిఫైయర్ 1 కి చేరుకోవడంలో కోహ్లీ బ్యాటింగే ప్రధాన బలమైంది. ఇదే ఫామ్‌ను గుజరాత్‌పై కూడా కొనసాగించి, ఆర్‌సీబీని ఫైనల్‌కు చేర్చడమే లక్ష్యంగా కింగ్ కోహ్లీ బరిలోకి దిగాడు.

# రియాన్ పరాగ్, వైభవ్ సూర్యవంశీ మధ్య కోల్డ్ వార్..



ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ ఉత్కంఠ రేపుతున్న వేళ రాజస్థాన్ రాయల్స్ క్యాంప్‌లో తీవ్ర కలకలం రేగింది. మైదానంలో పరుగుల వరద పారిస్తున్న సంచలన బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ, జట్టు కెప్టెన్ రియాన్ పరాగ్ మధ్య విభేదాలు భగ్గుమన్నట్లు సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్‌గా మారింది. ముంబై విమానాశ్రయంలో ఇద్దరు ఆటగాళ్ల మధ్య జరిగిన ఈ ఆసక్తికర ఘటనే ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ తర్వాత ఈ ఏడాది ప్లేఆఫ్స్ చేరిన నాలుగో జట్టుగా రాజస్థాన్ రాయల్స్ నిలిచింది. బుధవారం న్యూ చండీగఢ్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగబోయే ఎలిమినేటర్ మ్యాచ్ కోసం జట్టు ముంబై నుంచి చండీగఢ్‌కు విమానంలో ప్రయాణమైంది. లీగ్ దశ చివరి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌ను ఓడించిన ఉత్సాహంలో ఉన్న రాయల్స్ ఆటగాళ్లు విమానాశ్రయానికి చేరుకున్నప్పుడు ఈ వివాదం చోటుచేసుకుంది. ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆటగాళ్ల ఫోటోలను తీసేందుకు మీడియా ప్రతినిధులు, ఫోటోగ్రాఫర్లు ఎగబడ్డారు. ఈ క్రమంలో ఒక ఫోటోగ్రాఫర్ కెప్టెన్ రియాన్ పరాగ్, యువ సంచలనం వైభవ్ సూర్యవంశీలను కలిసి ఒక ఫోటో ఇవ్వాల్సిందిగా కోరాడు. దీనికి పరాగ్ తనదైన శైలిలో స్పందిస్తూ, "మేమేమీ సినిమా స్టార్లం కాదు" అంటూ ఫోటో ఇవ్వడానికి నిరాకరించాడు. పరాగ్ చేసిన ఈ వ్యాఖ్య పక్కనే ఉన్న 15 ఏళ్ల వైభవ్‌కు నచ్చలేదు. దాంతో ఆయన తన కెప్టెన్‌ను ఎంతో సీరియస్‌గా, కోపంగా చూస్తూ ఉండిపోయాడు.

# పంజాబ్ కింగ్స్‌కు శ్రేయస్ అయ్యర్ గుడ్ బై..



ఐపీఎల్ 2026 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ ప్రయాణం విచిత్రంగా ముగిసింది. తిరుగులేని ఆధిపత్యంతో ఆరంభంలో వరుసగా 7 మ్యాచ్‌ల్లో 6 విజయాలు సాధించి సరికొత్త చరిత్రను లిఖించిన పంజాబ్.. ఆ తర్వాత వరుసగా 6 మ్యాచ్‌ల్లో ఓడి ప్లే ఆఫ్స్ చేరకుండానే ఇంటిదారి పట్టింది.ఆఖరి లీగ్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై అద్వితీయమైన విజయాన్ని అందుకున్నా.. ప్లేఆఫ్స్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. పంజాబ్ ఆశలను ముంబై ఇండియన్స్ చిదిమేసింది. రాజస్థాన్ రాయల్స్ చేతిలో ముంబై ఓడిపోవడంతో పంజాబ్ ఇంటిబాట పట్టింది.అయితే ఈ సీజన్ వైఫల్యం నేపథ్యంలో పంజాబ్ కింగ్స్‌కు శ్రేయస్ అయ్యర్ గుడ్‌బై చెబుతాడనే ప్రచారం జోరు అందుకుంది. ఈ సీజన్‌ను ఉద్దేశించి అయ్యర్ చేసిన ట్వీట్ ఈ ప్రచారానికి బలం చేకూర్చుతుంది. ఈ సీజన్‌లో అయ్యర్ అటు బ్యాటర్‌గా.. ఇటు కెప్టెన్‌గా సత్తా చాటాడు. కానీ ఆశించిన ఫలితాన్నిఅందించలేకపోయాడు. మూడు రోజుల తర్వాత పంజాబ్ నిష్క్రమణపై శ్రేయస్ అయ్యర్ స్పందించాడు.'ప్రతీ పరుగు.. ప్రతీ క్షణం.. ప్రతీ పోరాట.. ఈ అధ్యాయం కృతజ్ఞతతో ముగిసింది. ఆకలి, కసితో తదుపరి అధ్యాయం మొదలవుతుంది.' శ్రేయస్ అయ్యర్ ట్వీట్ చేశాడు. అధ్యాయం ముగిసిందని పేర్కొనడంతో పంజాబ్‌కు వీడ్కోలు పలుకుతున్నాడా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.అయితే అలాంటిది ఏం లేదని, తదుపరి సీజన్‌కు రెట్టించిన ఉత్సాహం, ఆత్మవిశ్వాసంతో తిరిగి వస్తామని అయ్యర్ చెప్పకనే చెప్పాడని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాగా ఈ సీజన్‌లో 14 మ్యాచ్‌లు ఆడిన అయ్యర్ 498 పరుగులు చేశాడు. తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో అజేయ శతకంతో చెలరేగాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ రూ.26.75 కోట్ల భారీ ధరకు శ్రేయస్ అయ్యర్‌ను కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. అందుకు తగ్గట్లుగానే అయ్యర్ సత్తా చాటాడు. దశాబ్దకాలం తర్వాత పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ చేర్చాడు. ఫైనల్లో ఆర్‌సీబీ చేతిలో ఓడి తృటిలో టైటిల్ చేజార్చుకున్నాడు. పంజాబ్ కింగ్స్‌ను వెనక్కి నెట్టి ప్లే ఆఫ్స్ చేరిన రాజస్థాన్ రాయల్స్.. మంగళవారం సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు క్వాలిఫయర్-2కు అర్హత సాధించనుంది.

# నేడు సన్‌రైజర్స్, రాజస్థాన్ మధ్య పోరు

ఇక తప్పులు చేయడానికి అస్సలు ఛాన్స్ లేదు. ఓడిపోతే లగేజ్ సర్దుకుని ఇంటికి వెళ్లడమే. ఐపీఎల్ 2026 సీజన్ అత్యంత ఉత్కంఠభరితమైన ముగింపు దశకు చేరుకుంది. లీగ్ దశలో అద్భుత ప్రదర్శన చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లు ఇప్పుడు ఎలిమినేటర్ పోరులో ముఖాముఖి తలపడేందుకు సిద్ధమయ్యాయి. లీగ్ పట్టికలో మూడో స్థానంలో నిలిచిన పాట్ కమిన్స్ సారథ్యంలోని సన్‌రైజర్స్ హైదరాబాద్, నాలుగో స్థానాన్ని దక్కించుకున్న రియాన్ పరాగ్ నేతృత్వంలోని రాజస్థాన్ రాయల్స్ మధ్య ఈ హై-వోల్టేజ్ ఎలిమినేటర్ మ్యాచ్ నేటి రాత్రి జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు క్వాలిఫైయర్ 2కు అర్హత సాధిస్తుంది. ఓడిన జట్టు టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. ఈ సీజన్ లీగ్ దశలో రాజస్థాన్‌పై సన్‌రైజర్స్ పూర్తి ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ హైదరాబాద్ జట్టు విజయం సాధించడంతో మానసికంగా సన్‌రైజర్స్ బలంగా ఉంది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్ వంటి విధ్వంసకర బ్యాటర్లతో హైదరాబాద్ బ్యాటింగ్ లైన్ అప్ పటిష్టంగా కనిపిస్తోంది. మరోవైపు యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్ ఫామ్‌లోకి రావడం రాజస్థాన్ రాయల్స్‌కు కలిసొచ్చే అంశం. అయితే, ముల్లన్‌పూర్ మైదానంలో రాజస్థాన్ జట్టుకు మంచి రికార్డు ఉంది. ఈ సీజన్‌లో ఇక్కడ ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ రాజస్థాన్ విజయం సాధించడం విశేషం. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌కు వేదికైన మహారాజా యాదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం (ముల్లన్‌పూర్) బ్యాటింగ్‌కు స్వర్గధామంగా పేరుగాంచింది. ఈ సీజన్‌లో ఇక్కడ జరిగిన మ్యాచ్‌లలో బ్యాటర్లు పరుగుల వరద పారించారు. చిన్న బౌండరీలు, వేగవంతమైన ఔట్‌ఫీల్డ్ కారణంగా బంతి క్షణాల్లో సరిహద్దులు దాటుతోంది. ఇప్పటికే ఈ మైదానంలో 220కి పైగా భారీ స్కోర్లు కూడా ఎంతో సులువుగా ఛేజ్ అయ్యాయి. మ్యాచ్ ప్రారంభంలో పేస్ బౌలర్లకు కాస్త స్వింగ్ లభించినప్పటికీ, సమయం గడిచేకొద్దీ పిచ్ పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలిస్తుంది. ఇక్కడ టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుని, రాత్రి వేళ ఛేజింగ్ వైపు మొగ్గు చూపే అవకాశం స్పష్టంగా ఉంది. ఐపీఎల్ చరిత్రలో ఈ రెండు జట్ల మధ్య రికార్డులను పరిశీలిస్తే సన్‌రైజర్స్ హైదరాబాద్ స్పష్టమైన ఆధిక్యంలో కనిపిస్తోంది. ఇరు జట్లు ఇప్పటివరకు 23 మ్యాచ్‌ల్లో ముఖాముఖి తలపడగా, అందులో సన్‌రైజర్స్ ఏకంగా 14 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. రాజస్థాన్ రాయల్స్ కేవలం 9 మ్యాచ్‌ల్లో మాత్రమే గెలుపొందింది. అంతేకాదు, ఈ 2026 సీజన్ లీగ్ దశలో జరిగిన రెండు మ్యాచ్‌ల్లోనూ పాట్ కమిన్స్ నేతృత్వంలోని హైదరాబాద్ జట్టు రాజస్థాన్‌ను



చిత్తు చేయడం విశేషం. హైదరాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో 57 పరుగుల తేడాతో, జైపూర్‌లో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ ఘనవిజయం సాధించి మానసికంగా బలంగా ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ లతో పాటు ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్ రూపంలో విధ్వంసకర బ్యాటింగ్ లైన్ అప్ ఉంది. ముఖ్యంగా క్లాసెన్ ఈ సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. బౌలింగ్‌లో ఇషాన్ మలింగ వికెట్ల వేట కొనసాగిస్తున్నాడు. మరోవైపు రాజస్థాన్ రాయల్స్ జట్టు 15 ఏళ్ల సంచలన కుర్రాడు వైభవ్ సూర్యవంశీపై భారీగా ఆశలు పెట్టుకుంది. జైపూర్‌లో హైదరాబాద్‌పై కేవలం 36 బంతుల్లోనే శతకం బాదిన సూర్యవంశీ ఈ మ్యాచ్‌లోనూ కీలకం కానున్నాడు. అతనికి తోడుగా యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్ లతో రాజస్థాన్ బ్యాటింగ్ బలంగా ఉంది. బౌలింగ్‌లో జోఫ్రా ఆర్చర్ పవర్‌ప్లేలో వికెట్లు తీయడంపైనే రాజస్థాన్ గెలుపు అవకాశాలు ఆధారపడి ఉన్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ దూకుడుకు, రాజస్థాన్ రాయల్స్ వ్యూహాత్మక ఆటతీరుకు మధ్య జరగబోయే ఈ పోరు క్రికెట్ ప్రేమికులకు కంటిమీద కునుకు లేకుండా చేయడం ఖాయం. పంజాబ్ పిచ్‌పై మొదట్లో పేసర్లకు స్వింగ్ లభించే అవకాశం ఉన్నందున టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఉంది.

# అర్ష్‌దీప్ సింగ్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఊహించని పరిణామం!

భారత క్రికెట్ జట్టు యువ పేసర్, పంజాబ్ కింగ్స్ ఆటగాడు అర్ష్‌దీప్ సింగ్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో జరిగిన ఒక ఊహించని పరిణామం ఇప్పుడు క్రీడా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మైదానంలోనే కాకుండా సామాజిక మాధ్యమాల్లోనూ ఎంతో చురుగ్గా ఉంటూ అభిమానులను అలరించే ఈ స్పీడ్‌స్టర్, తాజాగా తన ఖాతా నుంచి ఏకంగా 200కు పైగా పోస్టులను తొలగించి అందరికీ పెద్ద షాక్ ఇచ్చాడు. క్రికెట్ ప్రపంచంలో అర్ష్‌దీప్ సింగ్ ఆటతీరుతో పాటు ఆయన చేసే వినోదాత్మక వీడియోలకు, రీల్స్‌కు విపరీతమైన ఆదరణ ఉంది. తీరిక సమయం దొరికినప్పుడల్లా తోటి ఆటగాళ్లతో



కలిసి సరదాగా వీడియోలు చేస్తూ అభిమానులతో పంచుకోవడం ఆయనకు అలవాటు. అయితే, తాజాగా ఆయన తన ఇన్‌స్టాగ్రామ్ పేజీని పూర్తిగా ప్రక్షాళన చేశాడు. ప్రస్తుతం ఆయన ఖాతాలో కేవలం 44 పోస్టులు మాత్రమే మిగిలాయి. అందులోనూ ఎక్కువ భాగం వివిధ వ్యాపార ప్రకటనలకు సంబంధించినవే కావడం గమనార్హం. గత ఏడాది డిసెంబర్ నెలలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో కలిసి అర్ష్‌దీప్ చేసిన ఒక ప్రత్యేక వీడియో సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించింది. దాదాపు 15 మిలియన్లకు పైగా వీక్షణలు (వ్యూస్) సాధించిన ఆ అరుదైన వీడియోను సైతం అర్ష్‌దీప్ ఇప్పుడు తొలగించాడు. దీంతో ఆరాధ్య ఆటగాడికి అసలు ఏమైంది ఎందుకిలా పాత జ్ఞాపకాలన్నింటినీ చెరిపేస్తున్నాడంటూ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీని వెనుక బలమైన కారణాలే ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. గత కొన్ని రోజులుగా అర్ష్‌దీప్ సోషల్ మీడియాలో ఏ పోస్ట్ పెట్టినా అది కాస్తా వివాదాలకు దారితీస్తోంది. కొద్దిరోజుల క్రితం ఆయన విమాన ప్రయాణంలో ఉన్నప్పుడు తీసిన ఒక వీడియో తీవ్ర దుమారం రేపింది. ఆ వీడియోలో తోటి ఆటగాడు యుజ్వేంద్ర చాహల్ ఈ-సిగరెట్ (వేపింగ్) కాలుస్తూ కెమెరాకు దొరికిపోయాడు. ఈ సంఘటన క్రీడా వర్గాల్లో తీవ్ర విమర్శలకు దారితీయడంతో, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తీవ్రంగా స్పందించింది. లీగ్ మ్యాచ్‌లు ముగిసేవరకు సోషల్ మీడియాలో ఎలాంటి వీడియోలు చేయకూడదంటూ అర్ష్‌దీప్‌ను గట్టిగా హెచ్చరించినట్లు సమాచారం. ఇదిలా ఉండగానే, ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌కు ముందు అర్ష్‌దీప్ పంచుకున్న మరో వీడియో వివాదాన్ని మరింత పెద్దది చేసింది.

# ఐపీఎల్ 2016 మ్యాజిక్ రిపీట్ అవుతుందా..?

ఐపీఎల్ 2026 లీగ్ స్టేజ్ మ్యాచ్‌లు ముగిసి ప్లేఆఫ్స్ సమరానికి తెరలేవడంతో క్రికెట్ లవర్స్ ఫైనల్ పోరు కోసం మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచి ఎలిమినేటర్ మ్యాచ్ ఆడేందుకు సిద్ధమైంది. ఈ సందర్భంలో ప్రతి ఒక్కరికీ పదేళ్ల కిందట ఆరెంజ్ ఆర్మీ సృష్టించిన ఒక అద్భుతమైన రికార్డు గుర్తుకు వస్తోంది. ఐపీఎల్ చరిత్రలో ఎలిమినేటర్ నుంచి వచ్చి కప్ కొట్టిన ఏకైక జట్టుగా హైదరాబాద్‌కు ఒక ప్రత్యేకమైన రికార్డు ఉంది. అయితే ఆ సీజన్‌లో హైదరాబాద్ ఎవరితో గెలిచింది, అసలు ఆ ప్లేఆఫ్స్ లెక్కలు ఏంటి, ఎవరెవరిని ఓడించుకుంటూ వచ్చి ఛాంపియన్‌గా నిలిచింది . ఐపీఎల్ 2016లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టును ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ తన అద్భుత కెప్టెన్సీతో ముందుండి నడిపించాడు. కేవలం కెప్టెన్‌గానే కాకుండా ఆ సీజన్‌లో బ్యాట్‌తోనూ రికార్డు స్థాయి పరుగులతో వార్నర్ చెలరేగిపోయాడు. ఆ ఏడాది లీగ్ దశ ముగిసేసరికి హైదరాబాద్ జట్టు పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. దీంతో ఫైనల్‌కు వెళ్లడానికి కేవలం ఒకే ఒక్క అవకాశం ఉండే అత్యంత కష్టమైన ఎలిమినేటర్ దారిలో సన్‌రైజర్స్ ప్రయాణం మొదలైంది. 2016 ప్లేఆఫ్స్‌లో భాగంగా హైదరాబాద్ జట్టు తన మొదటి మ్యాచ్‌ను దిల్లీ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో ఆడింది. ఈ చావో రేవో ఎలిమినేటర్ పోరులో మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 162 పరుగులు చేసింది. యువరాజ్ సింగ్ వేగంగా 44 పరుగులు చేసి జట్టుకు మంచి స్కోరు అందించాడు. ఆ తర్వాత లక్ష్య ఛేధనలో కోల్‌కతాను భువనేశ్వర్ కుమార్, హెన్రిక్స్‌ల బౌలింగ్‌తో కట్టడి చేసిన హైదరాబాద్ జట్టు, కేకేఆర్‌ను 140 పరుగులకే పరిమితం చేసింది. 22 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి క్వాలిఫైయర్-2లోకి అడుగు పెట్టింది.కోల్‌కతాను ఓడించిన జోష్‌లో ఉన్న హైదరాబాద్‌కు క్వాలిఫైయర్-2లో సురేష్ రైనా నేతృత్వంలోని గుజరాత్ లయన్స్ జట్టు ఎదురైంది. దిల్లీలోనే జరిగిన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ లయన్స్ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్లకు 162 పరుగులు చేసింది. ఆ తర్వాత 163 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన హైదరాబాద్ జట్టు ఒక దశలో 117 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి తీవ్రమైన ఒత్తిడిలో పడింది. కానీ కెప్టెన్ డేవిడ్ వార్నర్ ఒంటి పోరాటం చేస్తూ 58 బంతుల్లోనే 93 పరుగులు చేసి, మరో 4 బంతులు మిగిలి ఉండగానే జట్టును గెలిపించి ఫైనల్ బెర్త్ ఖరారు చేశాడు.ఇక 2016 మే 29న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన ఫైనల్ మ్యాచ్ ఐపీఎల్ చరిత్రలోనే ఒక క్లాసిక్‌గా నిలిచిపోయింది. విరాట్ కోహ్లీ భీకరమైన ఫామ్‌లో ఉన్న ఆర్సీబీని వారి సొంత మైదానంలో ఢీకొట్టడం అంటే అప్పట్లో మామూలు విషయం కాదు.

ఈ హైవోల్టేజ్ ఫైనల్ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు డేవిడ్ వార్నర్, బెన్ కటింగ్‌ల మెరుపులతో ఏకంగా 208 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఉత్కంఠ పోరులో చివరకు భువనేశ్వర్ కుమార్ అద్భుత బౌలింగ్‌తో ఆర్సీబీని కట్టడి చేసి 8 పరుగుల తేడాతో చరిత్రాత్మక విజయాన్ని, మొదటి ఐపీఎల్ ట్రోఫీని అందించాడు.అయితే పదేళ్ల తరువాత మళ్ళీ హైదరాబాద్ జట్టు అలాంటి పరిస్థితుల్లోనే ఫైనల్ సమరానికి సిద్ధమవ్వడం విశేషం.



# 'యల్లమ్మ'కు అందుకే ఓకే చెప్పా..

## దేవి శ్రీ ప్రసాద్ స్పెషల్ వీడియో

ప్రముఖ సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ నటుడిగా అరంగేట్రం చేయనున్న సంగతి తెలిసిందే. వేణు యెల్దండి దర్శకత్వంలో 'యల్లమ్మ' అనే చిత్రంలో ఆయన హీరోగా నటిస్తున్నారు. అయితే, ఒక అగ్ర సంగీత దర్శకుడిగా ఉండి నటన వైపు ఎందుకు అడుగులు వేశారనే దానిపై డీఎస్పీ స్వయంగా స్పందించారు. తను ఈ సినిమా చేయడానికి అంగీకరించడం వెనుక ఉన్న అసలు కారణాన్ని మంగళవారం వెల్లడించారు.

ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ ప్రత్యేక వీడియోను పంచుకున్నారు. తన తండ్రి స్వగ్రామమైన వెదురుపాకలో తాను పర్యటించిన దృశ్యాలను అందులో చూపించారు. "చిన్నప్పటి నుంచి జానపద కళల పట్ల నాలో ఆసక్తిని నింపిన అద్భుతమైన సంప్రదాయాలు, సంస్కృతి ఇదే. మా ఊరిలో జరిగే 'అమ్మోరు జాతర' వేడుకలు నాపై తీవ్ర ప్రభావం చూపాయి. 'యల్లమ్మ'కు నేను ఎందుకు ఓకే చెప్పానో ఇదే కారణం" అని డీఎస్పీ పోస్ట్‌లో పేర్కొన్నారు. చిన్నప్పుడు తన తండ్రి తమను చెన్నై నుంచి తరచూ ఈ గ్రామానికి తీసుకొచ్చేవారని, ఇక్కడి ప్రకృతి స్వచ్ఛతను ఆస్వాదించేలా చేశారని డీఎస్పీ గుర్తుచేసుకున్నారు. "మా మూలాలతో, మా వాళ్లతో సంబంధం కొనసాగేందుకు మేం ఇక్కడ అందమైన ఇల్లు కట్టుకున్నాం. సంస్కృతి, జానపద కళలు, దైవత్వం వంటి గొప్ప విషయాలను ఈ ఊరే నాకు నేర్పింది. అదే నాకు స్ఫూర్తినిచ్చింది" అని వీడియోలో వివరించారు. ఈ అనుబంధం కారణంగానే 'యల్లమ్మ' కథకు వెంటనే కనెక్ట్ అయినట్లు తెలిపారు. దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వేణు యెల్దండి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా కోసం దర్శకుడు వేణు, డీఎస్పీ మధ్య తొలి సమావేశం ఏకంగా 8 గంటల పాటు సాగడం అప్పట్లో చర్చనీయాంశమైంది. ఈ చిత్రంలో డీఎస్పీ 'పర్శి' అనే పాత్రలో కనిపించనుండగా, సంగీతాన్ని కూడా ఆయనే అందిస్తున్నారు.

# 'పెద్ది' ప్రమోషన్స్... 'దేశీ ప్రిన్సెస్'లా జాన్వీ!

బాలీవుడ్ యువ నటి జాన్వీ కపూర్ తన ఫ్యాషన్ సెన్స్‌తో మరోసారి అందరినీ ఆశ్చర్యపరిచారు. బెంగళూరులో తన తాజా చిత్రం 'పెద్ది' ప్రమోషన్లలో భాగంగా ఆమె ధరించిన ఒక ప్రత్యేకమైన డ్రెస్ ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. సాంప్రదాయ బెనారసీ వస్త్రానికి ఆధునిక హంగులు జోడించి రూపొందించిన గౌనులో జాన్వీ అచ్చం 'దేశీ ప్రిన్సెస్' (భారతీయ యువరాణి)లా మెరిసిపోయారు. సాధారణంగా బెనారసీ అంటే చీరనే గుర్తుకువస్తుంది. కానీ, జాన్వీ దానికి భిన్నంగా స్ట్రాప్‌లెస్ గౌనును ఎంచుకున్నారు. కార్సెట్ తరహా బాడీస్‌తో, ఫిట్‌గా ఉండే ఈ గౌను ఆమె అందాన్ని మరింత పెంచింది. లేత గులాబీ, మింట్, ఐవరీ వంటి పాస్టెల్ రంగుల కలయిక, బంగారు వర్ణంతో నేసిన పూల డిజైన్లు ఈ డ్రెస్‌కు ప్రత్యేక ఆకర్షణను తెచ్చిపెట్టాయి. దీనికి జతగా చేతులపై కప్పుకున్న షీర్ పాస్టెల్ దుపట్టా రాజసమైన లుక్‌ను ఇచ్చింది. ఈ డ్రెస్‌కు తగ్గట్టుగా ఆక్సిడైజ్డ్ సిల్వర్ జుంకాలు, స్టేట్‌మెంట్ ఇయర్ కఫ్ వంటి మినిమల్ యాక్సెసరీస్ ధరించారు. నుదుట పాపిడితో వేసిన స్లీక్ బన్, గ్లోయీ మేకప్‌తో తన లుక్‌ను పూర్తిచేశారు. ఇటీవలే పర్పుల్ లెహంగాతో వైరల్ అయిన జాన్వీ, ఇప్పుడు ఈ బెనారసీ గౌనుతో సంప్రదాయ వస్త్రకళకు, ఆధునిక ఫ్యాషన్‌కు మధ్య అద్భుతమైన బ్యాలెన్స్ ఎలా సాధించవచ్చో నిరూపించారు.



# చెన్నై లవ్‌స్టోరీ నుంచి నిను వదలనే ..సెకండ్ సింగిల్ విడుదల




నిమిషమైనా నిను వదలనే.. అంటూ తన మ్యూజిక్‌తో మ్యాజిక్ క్రియేట్ చేశారు మణిశర్మ. కిరణ్ అబ్బవరం ప్రధానపాత్రలో రవి నంబూరి దర్శకత్వంలో రానున్న చిత్రం 'చెన్నై లవ్‌స్టోరీ'. తాజాగా ఈసినిమా నుంచి సెకండ్ సింగిల్‌ను టీమ్ విడుదల చేసింది. 'నను నేను వదిలినా.. నిను వదలనే..' అంటూ సాగే లిరిక్స్ అనంత్ శ్రీరామ్ అందించగా.. జావెద్ అలీ తన గాత్రంతో మరోస్థాయికి తీసుకెళ్లారు. యూత్‌కు కనెక్ట్ అయ్యేలా ఉన్న ఈ పాటను తీర్చిదిద్దారు. తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్న యువ నటి శ్రీ గౌరి ప్రియ. వరుసగా విభిన్న పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ తెలుగమ్మాయి ప్రస్తుతం హీరో కిరణ్ అబ్బవరంతో కలిసి 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రంలో నటిస్తోంది. తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన 'వదలనే' పాట లాంచ్ ఈవెంట్‌లో శ్రీ గౌరి ప్రియ చేసిన వ్యాఖ్యలు అందరినీ భావోద్వేగానికి గురి చేశాయి. ఈ పాటలోని లిరిక్స్‌ను ఎవరికి అంకితం చేస్తారని ప్రశ్నించగా, శ్రీ గౌరి ప్రియ సమాధానం ఇస్తూ ఒక్కసారిగా భావోద్వేగానికి లోనైంది. నిజంగా చెప్పాలంటే మా అమ్మ నన్ను వదిలేసి మూడేళ్లు అయింది. కానీ తను నన్ను అసలు వదల్లేదు. నేను కూడా తనను ఎప్పటికీ వదలను. ఈ విషయం తనకు తెలుసు, నాకు తెలుసు. ఈ పాటలోని లైన్స్‌ను మా అమ్మకే అంకితం చేస్తున్నాను' అని చెప్పింది. ఆమె మాటలు విన్న వెంటనే కార్యక్రమంలో ఉన్నవారు కొద్దిసేపు నిశ్శబ్దంగా మారిపోయారు. సోషల్ మీడియాలో ఈ వీడియో వేగంగా వైరల్ అవుతోంది. మూడేళ్ల క్రితం శ్రీ గౌరి ప్రియ తల్లి వసుంధర క్యాన్సర్ కారణంగా మరణించారు. తల్లితో తనకు చాలా ఆత్మీయ అనుబంధం ఉండేదని గౌరి ప్రియ పలు సందర్భాల్లో వెల్లడించింది. ఆమెను కేవలం తల్లిగానే కాకుండా ఒక మంచి స్నేహితురాలిగా భావించేదని చెప్పింది. తల్లి మరణంతో కొంతకాలం తీవ్ర మానసిక వేదనకు గురైన ఆమె, ఆ తర్వాత మళ్లీ తన కెరీర్‌పై దృష్టి పెట్టింది. హీరో కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటిస్తున్న 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. సంగీత దర్శకుడు మణిశర్మ స్వరాలు అందిస్తున్నారు.

# ముదిరిన డాన్-3 వివాదం

## రణ్‌వీర్‌పై సినీ ఎంప్లాయిస్ నిషేధం

'ధురంధర్' రెండు భాగాలతో సూపర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుని కొన్ని రోజులుగా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారారు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు రణ్‌వీర్. ఇప్పుడు ఆయన మరోసారి వార్తల్లో నిలిచారు. కొన్ని రోజులుగా చర్చనీయాంశమైన 'డాన్ 3' వివాదం ఇప్పుడు ముదిరింది. ఏకంగా ఈ అగ్ర హీరోపై బ్యాన్ విధించే పరిస్థితికి వచ్చింది. అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్ తర్వాత డాన్ పాత్రను పోషించాల్సిన రణ్‌వీర్‌పై 'ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయిస్'(ఎఫ్‌డబ్ల్యూఐసీఈ) మూడేళ్ల పాటు నిషేధం విధించింది. దీంతో ఆయన హాట్ టాపిక్‌గా మారారు. 2023లో ఫర్హాన్ అక్తర్ ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ రణ్‌వీర్ సింగ్ హీరోగా 'డాన్ 3'ని అధికారికంగా ప్రకటించింది. అప్పుడే ప్రమోషనల్ వీడియోను విడుదల చేసి పెద్ద సంచలనం సృష్టించింది. అయితే సినిమా తీయడంలో కొంత ఆలస్యం కావడం.. స్క్రిప్ట్‌లో సమస్యలు తలెత్తడంతో రణ్‌వీర్ ఈ చిత్రం నుంచి వైదొలిగినట్లు వార్తలు వచ్చాయి. రణ్‌వీర్ తన డాన్ పాత్రను మరింత డార్క్, హింసాత్మకంగా చూపించాలని కోరుకున్నట్టు బాలీవుడ్ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే ఫర్హాన్ అక్తర్ పాత్రను మార్చడానికి నిరాకరించడంతో ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. షూటింగ్ షెడ్యూల్ ఆలస్యం కావడంతో రణ్‌వీర్ అసహనం వ్యక్తంచేస్తూ ఈ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగినట్లు



బాలీవుడ్ కథనాలు పేర్కొన్నాయి. 'డాన్ 3' నుంచి తాను వైదొలిగిన తర్వాత దర్శకుడు ఫర్హాన్ అక్తర్‌కు రణ్‌వీర్ రూ.10కోట్లు ఆఫర్ చేసినట్లు వార్తలు వచ్చాయి. అలాగే తన తదుపరి చిత్రం 'ప్రళయ్'లో అక్తర్ నిర్మాణసంస్థకు వాటా ఇవ్వడానికి కూడా ఈ హీరో అంగీకరించారని టాక్ వినిపించింది. అయితే దీనిపై ఎవరూ అధికారికంగా స్పందించలేదు. ఒకవైపు ఈ వార్తలు వస్తోన్న తరుణంలోనే ఈ వివాదంపై ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ రణ్‌వీర్ సింగ్‌పై రూ.45 కోట్ల నష్టపరిహారం కోరుతూ లీగల్ నోటీసు జారీ చేసింది. దీంతో 'ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయిస్'(ఎఫ్‌డబ్ల్యూఐసీఈ) రణ్‌వీర్‌పై మూడేళ్లు నిషేధం విధించింది. రణ్‌వీర్ చర్చలకు సహకరించలేదని, నిర్మాతలు నష్టపోయిన రూ.45 కోట్ల ప్రీ ప్రొడక్షన్ నష్టపరిహారం విషయంలో నిర్మాణ సంస్థతో ఉన్న వివాదాన్ని పరిష్కరించుకునే వరకు ఆయనతో కలిసి పనిచేయవద్దని పరిశ్రమని ఆదేశిస్తూ 'ఎఫ్‌డబ్ల్యూఐసీఈ' ప్రకటన జారీ చేసింది. సినిమాలు కీలక దశలో ఉన్నప్పుడు సీనియర్‌లు, స్టార్‌లు ప్రాజెక్ట్‌ల నుంచి వైదొలగడం వినోద పరిశ్రమ స్థిరత్వానికి.. పని వాతావరణానికి తీవ్ర ముప్పును కలిగిస్తుందని ఎఫ్‌డబ్ల్యూఐసీఈ పేర్కొంది. అయితే, ఇది ప్రభుత్వం విధించిన నిషేధం కాకపోవడంతో రణ్‌వీర్‌పై పెద్దగా ప్రభావం పడదని సినీవర్గాలు భావిస్తున్నాయి. ఈ మొత్తం వ్యవహారంపై రణ్‌వీర్ టీమ్ స్పందించింది. 'ఆయన తన వృత్తిని ఎంతో గౌరవిస్తారు. 'డాన్ 3' విషయంలో జరుగుతోన్న పరిణామాలపై ఆయన స్పందించకపోవడానికి కారణం ఇదే. ఊహాగానాలకు ఆజ్యం పోయడం ఆయనకు ఇష్టం లేదు' అని టీమ్ పేర్కొంది. డాన్ 3లో భాగమైన ప్రతిఒక్కరినీ ఆయన ఎంతో గౌరవిస్తారని తెలిపింది. ఈ బ్యాన్ ఆయన భవిష్యత్ ప్రాజెక్టులపై ఎంత ప్రభావం చూపుతుందనేది ఆసక్తిగా మారింది.




# ఎపిక్ నుంచి ప్రియసఖి సాంగ్ విడుదల

'జీవితాన్ని మార్చేశావే బుజ్జి నెమలి.. స్వర్గంలోతు చూపించావే పూల కడలి' అంటూ వైష్ణవీ చైతన్యపై పొగడ్తలు కురిపిస్తున్నారు హీరో ఆనంద్ దేవరకొండ. వీరిద్దరూ ప్రధానపాత్రల్లో నటిస్తోన్న చిత్రం 'ఎపిక్- ఫస్ట్ సెమిస్టర్'. మిడిల్‌క్లాస్ బయోపిక్' ఫేమ్ ఆదిత్య హాసన్ తెరకెక్కిస్తున్న చిత్రమిది. తాజాగా ఈ సినిమా నుంచి 'ప్రియసఖి..' అంటూ సాగే పాటను టీమ్ విడుదల చేసింది. సురేశ్ బానిశెట్టి లిరిక్స్ రాయగా.. కేఎస్ హరిశంకర్ ఆలపించారు.

# సిఎం విజయ్‌తో లోకేశ్ కనగరాజ్ భేటీ



తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తూ, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తమిళగ వెట్రి కజగం అధినేత, దళపతి విజయ్‌ను ప్రముఖ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన విజయ్‌కు ఆయన స్వయంగా కలిసి తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విజయ్‌తో దిగిన ఫొటోను షేర్ చేసిన లోకేష్ తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ అన్నా నీకు శుభాకాంక్షలు అంటూ లోకేష్ రాసుకోచ్చాడు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'మాస్టర్', 'లియో' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ హిట్‌లుగా నిలిచిన సంగతి తెలిసిందే. కేవలం దర్శకుడిగానే కాకుండా విజయ్‌తో లోకేష్‌కు ఎంతో కాలంగా మంచి ఆత్మీయ అనుబంధం ఉంది.